మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని అధికారికంగా నిర్వహించాలి

మహబూబ్ నగర్ : మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ప్రభుత్వం జిల్లా మండల కేంద్రాలతో పాటు గ్రామస్థాయి వరకు అధికారికంగా నిర్వహించాలని బీసీసేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లికృష్ణ యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే జయంతిని, రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా, జిల్లా కేంద్రాలలో తహసీల్దార్ కార్యాలయాలలో మాత్రమే నిర్వహిస్తున్నారని తెలి పారు. ఇతర ప్రభుత్వ కార్యాలయాలతో పాటు అన్ని గ్రామ పంచాయతీలలో పూలే గారి జయంతిని అధికారికంగా నిర్వహించాలని . అలాగే పూలే జయంతి రోజు ప్రభుత్వం అధికారికంగా సెలవు ప్రకటించాలని జిల్లా కలెక్టర్ రవి నాయక్ కు మెమోరాండం అందజేసిన బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్, అనంతరం మీడియాతో మాట్లాడుతూ దళిత బహుజన వాడల్లో పాఠశాలలు ఏర్పాటుచేసి బాలికలు ,మహిళల జీవితాల్లో అక్షర జ్యోతి వెలిగించిన సంఘసంస్కర్త, సామాజిక న్యాయం కోసం బలమెత్తిన తొలి బహుజన నాయకుడు మహాత్మ జ్యోతిబాపూలే గారి జయంతిని ప్రభుత్వం గ్రామస్థాయిలో కూడా అధికారికంగా నిర్వహించి, పూలే జయంతి రోజున అధికారికంగా సెలవు రోజుగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీసేన నాయకులుగొడుగు నర్సిములు, రవికుమార్, శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు

అంత్యక్రియలకు ఆర్థిక సాయం


నవ తెలంగాణ- మిడ్జిల్



గుండెపోటుతో మృతి చెందిన యువకుడు గోస్కే శివకుమార్ అంత్యక్రియలకు కాంగ్రెస్ మండల నాయకులు గడ్డల విజయ్ కుమార్ అంత్యక్రియలకు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుం బానికి అంద జేశారు. చిన్న వయసులో శివకుమార్ గుండె పోటు వచ్చి మరణించడం కుటుం బానికి తీరని లోటు అని తెలిపారు. కుటుంబ సభ్యులు ఎవరు కూడా అధైర్యపరవద్దని కాంగ్రెస్ పార్టీ పరంగా కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మంగమ్మ శ్రీనివాసులు, మాధారం మల్లయ్య, మడిగా యాదయ్య, జనార్ధన్ చారి, మంగలి రమేష్, చిన్న నరసయ్య, గోష్కే శ్రీనివాసులు, మహేష్, గోష్కే నారాయణ పాల్గొన్నారు.

వేడెక్కిన పాలమూరు రాజకీయం

- బీజేపీ గడ్డు కాలం
- మూలాలను ప్రోత్సహిస్తే... ఎదురుగాలి తప్పదు
- ఇప్పటికే పలువురు పార్టీని వీడిన వైనం
- రెడ్డీ రాజకీయాలతో బీసీలకు అవకాశాలు కరువు
- బీజేపీకి దక్కేది మూడో స్థానమే



తుంగబద్ర కృష్ణానదుల మధ్య ఉండే నడిగడ్డ ప్రాంతం అయిన గద్వాల బంగ్లా రాజకీయాలకు పాలమూరులో ఎదురు గాలి తప్పదు. అక్కడ రాయలసీమ వాతావరణం ఉంటుంది. ముఖ్యంగా దేశంలోనే అక్షరాస్యతలో అత్యంత వెనకబడ్డ ప్రాంతం గద్వాల. ఇప్పటికీ భూసామ్య పెత్తందారి వ్యవస్థ ఆనవాళ్లు అక్కడ ఉంటాయి. అక్కడి రాజకీయాలను శాసించినట్లుగా పాలమూరులో శాసిస్తే.. ఏ నాయకులకయినా... పుట్టగతులు ఉండవని గతంలో అనేక సార్లు రుజువయ్యింది. బీజేపి మహబూబ్‌నగర్ పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేయబోతున్న డీకే అరుణ గద్వాల రాజకీయాలను ఇక్కడ నడిపితే ఊరుకునేది లేదని సొంత పార్టీలోనే హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఇప్పటికే బీసీలను అణగదొక్కతున్నారనే నేపంతో పలువురు బీసీ నాయకులు పార్టీని వదలి పెట్టిన సంగతి తెలిసిందే.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నడిగడ్డ ప్రాంతమైన గద్వాల ఉమ్మడి పాలమూరు జిల్లా పరిధిలో ఉన్నప్పటికీ భౌగోళికంగా కర్నూల్‌కు అనుకూలంగా ఉంటుంది. అక్కడి రాజకీయ వాతావరణం ఇక్కడికి సోకుతున్నది. అందుకే గద్వాల ప్రాంత రాజకీయాలను బంగ్లా రాజకీయాలు అని చెబుతారు. బంగ్లాలోనే అభివృద్ధికి సంబంధించిన ప్రణాళిక రూపొందిస్తారన్న విమర్శలున్నాయి. అధికారులు సైతం ఇక్కడికి వచ్చి ప్రణాళికలు ప్రభుత్వ ఆదేశాలను ఇక్కడి నుండే అమలు చేస్తారని చెబుతుంటారు. ఏదైనా పని జరగకపోతే బంగ్లా నుండి ఫోన్ వచ్చింది అనగానే క్షణాల్లో పని చేస్తారనే చర్చ ఉంది. సెటిల్‌మెంట్లు,లావాదేవీలు ఇక్కడి నుండే అమ లవుతాయి. ముఖ్యంగా కల్లు మాముల్లూ, వైన్స్ టెండర్లు బంగ్లా నుంచి ఆదేశాలు లేనిదే చీమైనా కదలదు. ఎవరికి ఏ పథకం అమలు కావాలన్నా బంగ్లా హైకమాండ్ ఆదేశాలు లేనిదే జరగదు.ఇప్పుడు పాలమూరులో సైతం అదే జరుగబోతుందనే విమర్శలున్నాయి.

ముఖ్యంగా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన డీకె అరుణ పాలమూరులో బీసీలను అనిచి వేసే విధంగా వ్యవహరిస్తుందనే విమర్శలున్నాయి. అసలు పాలమూరు బీజేపీ టికెట్ డీకే అరుణకు గాకుండా బండారి శాంతీకుమార్‌కు వస్తుందని అందరూ ఊహించారు. అయితే జాతీయ ఉపాధ్యక్షురాలిగా ఉండి డీకే అరుణ టికెట్ సంపాదించారు. అంతటితో ఆగకుండా ఆమే బీసీలను అణిచి వేసే కుట్రలు చేస్తుందన్న విమర్శలున్నాయి. అందుకే బీసీ నాయకులు ఇప్పటికే పదుగురు రాజీనామాలు చేశారు.డీకే అరుణకు బీసీల మద్దతు కష్టమే. కాంగ్రెస్ నుంచి ఎంపీగా పోటీ పడుతున్న చల్లా వంశీచంద్‌రెడ్డి ఇప్పటికే విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఈ నియోజకవర్గంలో ఏడు నియోజక వర్గాలలోనూ.. కాంగ్రెస్ విజయం సాధించింది. ఇప్పడు విజయం కోసం ప్రయత్నం చేస్తుంది. ఇక బీఆర్‌ఎస్ నుంచి రెండో సారి బరిలో ఉన్న మన్నె శ్రీనివాస్‌రెడ్డికి అవకాశాలు అంతంత మాత్రమే. అయితే బీజేపీ నుంచి పోటీ పడుతున్న డీకే అరుణ మాత్రం మూడో స్థానానికి పరిమితం అయ్యే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు చేప్తున్నారు.

తెలంగాణ రాష్ట్రంలోని అద్భుతమైన ఈద్గగా తీర్చిదిద్దుతాం

- మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

రాబోయే రెండు లేక మూడు సంవత్సరాల లో జిల్లా కేంద్రంలోని ఈద్గాను తెలంగాణ రాష్ట్రంలో లోని ఒక అద్భుతమైన ప్రాంతంగా తీర్చిదిద్దుతామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం రంజాన్ మాసం ముగింపు సందర్భంగా దీర్ఘ దగ్గర జరుగుతున్న ఏర్పాట్లను రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ కొత్వాల్ తో కలిసి ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతం కన్నా మెరుగైన ఏర్పాట్లు చేయమని మున్సిపల్ అధికారులను ఆదేశించినట్లు వారు వెల్లడించారు ఈద్గా దగ్గర వచ్చే ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా మంచినీటి సౌకర్యం ప్రార్థన చేసుకోడానికి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు.రాబోయే రోజులలో ప్రభుత్వం సహకారంతో ఈద్గా దగ్గర ర్యాంపు మెట్లు శాశ్వత మంచినీటి సౌకర్యం మొదలైన వాటిని ఏర్పాటు చేసి రాష్ట్రంలోనే ఒక అద్భుతమైన ప్రాంతంగా రూపొందుతుందని తెలిపారు. ఇప్పటికే రంజాన్ ముగింపు సందర్భంగా జరిగే ప్రార్థనకు వచ్చే వారి కోసం మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కమిషనర్ నిరంతరం పనులను పర్యవేక్షిస్తున్నట్లు వారు వెల్లడించారు. పండుగలు మన సాంప్రదాయాలను గుర్తు చేసే విధంగా అందరూ కలిసిమెలిసి జరుపుకోవాలని వారు సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ వైస్ చైర్మన్ షబ్బీర్ అలీ తదితరులు ఉన్నారు.

మాట ఇచ్చినం - మాట నెరవేర్చనం...

- కల్లేపల్లి గ్రామంలో కోతుల ఇబ్బందిని తొలగించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



నవతెలంగాణ- బాలానగర్

రాజాపూర్ మండల పరిధిలోని కల్లేపల్లి గ్రామంలో కోతుల బెడద తీవ్రంగా ఉండటంతో సోమవారం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డిఫారెస్ట్ అధికారులు సమాచారం అందించి కోతులను పట్టించారు... గ్రామానికి వెళ్లి పట్టుకున్న కోతులను పరిశీలించి వాటికి ఆహారం వేశారు...ఎమ్మెల్యే పనితీరుపట్ల హర్షం వ్యక్తం చేశారు.గత కొన్ని సంవత్సరాలుగా రాజాపూర్ మండలంలోని కల్లేపల్లి గ్రామంలో ఉన్న కోతులవల్ల గ్రామస్తులు దినదినం భయాందోళనలకు గురవుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నేను ఎమ్మెల్యే గెలిచినాక మీ గ్రామంలో కోతుల ఇబ్బందిని తొలగిస్తానని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్యే ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించి కోతులను పట్టించారు. నేడు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి జనంపల్లి అనిరుధ్ రెడ్డి గ్రామానికి వెళ్లి కోతులను పరిశీలించారు.అనంతరం ఎమ్మెల్యే పట్టుకున్న కోతులకు ఆహారం వేశారు..డబల్ రోడ్డు మాట ఇచ్చినట్లుగా రంగారెడ్డి గూడ గ్రామం నుండి మీ గ్రామం మీదుగా ఈద్గాన్ పల్లి, రాజాపూర్ వరకు నెక్లెస్ రోడ్ శాంక్షన్ చేపించానని అన్నారు..

పార్లమెంటు ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంధ్ రెడ్డి గెలిపించాలి



రాజాపూర్ : పార్లమెంటు ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంధ్ రెడ్డి గెలిపించాలని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి అన్నారు. మే నెలలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలు పురస్కరించుకొని నేడు గౌరవనీయులు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి సారథ్యంలో రాజాపూర్, బాలానగర్ మండలాల ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశం రాజాపూర్ మండల కేంద్రంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మహబూబ్ నగర్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంధ్ రెడ్డి , ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో మీ నాయకుడు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి గారి గెలుపు కోసం ఏ విధంగా కృషి చేశారో అంతకంటే రెట్టింపు ఉత్సాహంగా వచ్చే నెలలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడి పనిచేసి మీ నియోజకవర్గ నుంచి భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు.పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త రుణం తీర్చుకుంటానని అన్నారు.మీ రెండు మండలాల నుంచి 10 వెలకి పైచిలుకు మెజార్టీ తగ్గకుండా మెజార్టీ వచ్చేలా బాధ్యత మీరు తీసుకోవాలని కోరారు.. మీ నియోజకవర్గానికి కావలసిన అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి దగ్గరికి వెళ్లి కొట్లాడి పనులు చేపిస్తానని హామీ ఇచ్చారు..మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గారు గడిచిన 10 సంవత్సరాలలో రోడ్ల కోసం 110 కోట్లు నిధులు తీసుకొస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక నేను ఎమ్మెల్యే గెలిచి గడిచిన 3 నెలల్లోనే జడ్చర్ల నియోజకవర్గంలో రోడ్ల కోసం 160 కోట్లు నిధులు తీసుకొచ్చానని అన్నారు.ఎన్నికల ముందు మాటిచ్చి నట్లుగా రంగారెడ్డిగూడ, అగ్రహారం పొట్లపల్లి, గుండ్ల పొట్లపల్లి, ఈద్గాన్ పల్లి గ్రామాలకు కలుపుకొని నెక్లెస్ రోడ్ మంజూరు చేయిస్తానని చెప్పినట్లుగా మంజూరు చేయించానని అన్నారు.

భర్త గొంతు కొచ్చిన భార్యను రిమాండ్‌కు తరలింపు

నవతెలంగాణ- మిడ్జిల్

ఈనెల 4వ తేదీన అర్ధరాత్రి మండలంలోని చిల్వేర్ గ్రామంనికి చెందిన హుస్సేన్ గొంతు కోసిన భార్య అలివేలును రిమాండుకు తరలించినట్లు సోమవారం ఎస్సై ఆనంద్ తెలిపారు. ప్రతిరోజు మద్యం తాగి వచ్చి భార్యను వేధించే వాడని తెలిపారు. భర్త గొంతు కోసినట్లు భార్య ఒప్పుకోవడంతో కేసు నమోదు చేసి రిమాండ్ తరలించినట్టు పెర్కొన్నారు.

ముగిసిన పోలింగ్ సిబ్బంది మొదటి శిక్షణ

- గైర్హాజరైన వారికి 10న ప్రత్యేక శిక్షణ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



మహబూబ్ నగర్ జిల్లాలోని మూడు నియోజక వర్గాల పోలింగ్ సిబ్బందికి నిర్వహించిన మొదటి శిక్షణ సోమవారంతో ముగిసింది. ప్రిసైడింగ్ అధికారులు, సహాయక ప్రిసైడింగ్ అధికారులు మరియు ఇతర పోలింగ్ అధికారుల శిక్షణ పూర్తయ్యి ందని జిల్లా పోలింగ్ శిక్షణా నోడల్ అధికారి డా.శ్రీధర్ సుమన్ తెలిపారు. మహబూబ్ నగర్ నియోజక వర్గం వారికి ఎంవీఎస్ డిగ్రీ కళా శాలలో, జడ్చర్ల నియోజక వర్గం వారికి బీఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో, దేవరకద్ర నియోజక వర్గం వారికి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో రోజుకు రెండు బ్యాచుల చొప్పున మొత్తం ఆరు బ్యాచులుగా శిక్షణ పూర్తయ్యిందని తెలిపారు. గత మూడు రోజులుగా జరిగిన శిక్షణా కార్యక్రమంలో గైర్హాజరైన వారికి 10 వ తేదీ బుధవారం ఎంవీఎస్ డిగ్రీ కళా శాలలో ప్రత్యేక శిక్షణ నిర్వహించనున్నారు. ఎటువంటి సమాచారం లేకుండా, ప్రత్యేక శిక్షణకు కూడా హాజరు కానివారిపై కఠిన చర్యలుంటాయని తెలిపారు.ఈ నెల 6 వ తేదీ నుండి మొదటి శిక్షణా కార్యక్రమం ప్రారంభమైందని, ఆయా పోలింగ్ సిబ్బందికి నిర్ధారిత తేదీల్లో రోజుకు రెండు విడ తలుగా శిక్షణ ఇచ్చారని. జిల్లా వ్యాప్తంగా ఈ శిక్షణా కార్యక్రమంలో 1233 పీఓలు, 1219 ఏపీఓలు. 2355 మంది ఓపీఓలు శిక్షణ పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. పోలింగ్ శిక్షణా తరగతులను సంబంధిత సహా యక రిటర్నింగ్ అధికారులు పర్యవేక్షించారు. సిబ్బంది పోలింగ్ విధుల్లో జాగ్రత్తగా అన్ని విషయాల పట్ల అవగాహన పెంచుకోవాలని, ఎటువంటి నిర్లక్ష్యానికి అవకాశం ఇవ్వకుండా, విధులు నిర్వహించాలని సూచించారు. గత ఎన్నికల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని తప్పులు జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి శ్రీ.రవీందర్, సహాయక రిటర్నింగ్ అధికారులు నవీన్, ముకుంద రెడ్డి తదితర రెవెన్యూ సిబ్బంది. 6గురు జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లు, 26 మంది మాస్టర్ ట్రైనర్లు, 26 మంది సాంకేతిక సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు హనీఫ్ అహ్మద్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



మనువాదుల నుండి రాజ్యాంగాన్ని రక్షించుకుందామని, దేశాన్ని కాపాడుకుందామని, మనువాదులను ఓడించి మానవీయ సమాజం నిర్మిద్దామని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు హనీఫ్ అహ్మద్ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మహబూబ్ నగర్ లోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు అత్యంత అప్రమత్తంగా తమ ఓటు హక్కు విని యోగించుకోవాలని కోరారు. సర్వజనుల హితం కోరే సెక్యులర్ పార్టీ కాంగ్రెస్ ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గత పదేళ్లుగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనేక ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నదని విమర్శించారు. పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తున్నదని ఆరోపించారు. రాజ్యాంగ మూల సూత్రాలకు తిలోదకాలు ఇస్తూ దేశ లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర స్ఫూర్తిని దెబ్బతీస్తున్నదని మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీలను వెంటాడుతూ ముఖ్యమంత్రులను సైతం జైలుకు పంపుతున్నదని, ఆ కుట్రలో భాగంగానే ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రివాల్ ను జైలుకు పంపిందని దీన్ని బట్టి చూస్తే ప్రధాని మోదీ నియంతృత్వం పరాకాష్ఠకు చేరుకున్నదని చెప్పారు. ఈ క్రమంలో దేశ ప్రజలు అంతా మనువాదానికి వ్యతిరేకంగా సమిష్టి ఆలోచన చేయాల్సిన అవసరం వచ్చిందని అభిప్రాయపడ్డారు. మొదటి నుంచి మోదీ ప్రభుత్వ విధానాలు గమనిస్తే ఒక వైపు దేశ భక్తి అంటూనే దేశ ద్రోహం తలపెడుతున్నదని, ఆత్మ నిర్బర్ అంటూనే సర్వం పెట్టుబడిదారులకు ధారాదత్తం చేస్తోందని చెప్పారు. ప్రభుత్వ రంగ వాటాలను విక్రయించడం వ్యూహాత్మక తప్పిదమని తెలిపారు.

ప్రభుత్వ రంగ సంస్థలను శర వేగంగా అమ్మేయడం వల్ల ఆర్థిక సామాజిక సంక్షోభం తీవ్రతరం చేయడమే అవుతుంది అన్నారు. మోదీ గ్యారంటీ పేరుతో బీజేపీ ఎన్నికల ప్రచారం చేస్తోంది అదే మోదీ నాయకత్వంలో విద్య, వైద్యం, బ్యాంకులు, ఎల్ఐసీ ఇన్సూరెన్స్, రోడ్లు, బస్సులు, రైల్వే, విమానయానం, ఓడరేవులు ప్రైవేటు పరం చేశారని ఇదేనా మోదీ గ్యారంటీ అని ప్రశ్నించారు. రక్షణ రంగాన్ని ప్రైవేటు కు అప్పగించే వారు దేశ రక్షణకు ఏం గ్యారంటీ ఇస్తారని, చివరకు వ్యవసాయాన్ని వ్యాపారులకు అమ్ముకోవాలని చూస్తున్నవారు దేశ ప్రజల ఆకలి తీర్చడానికి ఏం గ్యారంటీ ఇస్తారని ప్రశ్నించారు. ఈ పరిస్థితులు అన్నింటినీ గమనించి దేశ ప్రజలు రాబోయే లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజారిటీ ఇవ్వాలని, తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ ను ఆదరించాలని ఈ సందర్భంగా హనీఫ్ అహ్మద్ కోరారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

రాజాపూర్ : రాజాపూర్ మండలంలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన మొగిలిగిద్ద ఈశ్వరయ్య(54) ఆకస్మాతుగా మరణించారు. మృతికి బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు.అనంతరం ఈశ్వరయ్య అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు ఐదు వేల ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. . ఈ కార్యక్రమంలో పార్టీ యువత మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్, అభిమన్యు యువసేన నాయకులు ఎన్నం కుమార్, రైతు బంధు మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, కావాలి రాజు, చంద్రయ్య సురేందర్ రెడ్డి, తిరుపతి, సత్యం, రమేష్, అనిల్ కుమార్ జంగయ్య మల్లయ్య, నర్సిములు గౌడ్, శేఖర్, గ్రామస్తులు, భారాస నాయకులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

డీకే అరుణను భారీ మెజార్టీతో గెలిపించాలి

మిడ్జిల్ : పాలమూరు పార్లమెంటు అభ్యర్థి డీకే అరుణ ను భారీ మెజార్టీతో గెలిపించే బాధ్యత ప్రతి కార్యకర్త పైన ఉందని బీజేపీ జిల్లా నాయకులు వేణుగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వేలుగొమ్ముల గ్రామంలో కిసాన్ మోర్చా మండల ఉపాధ్యక్షుడు చెన్నయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్ర మంలో ఎస్. వేణు గోపాల్ రెడ్డి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బూజూరు. శ్రీనివాస్ రెడ్డి మిడ్జిల్ మండల వైస్. ఎంపీపీ తిరుపతమ్మ రవి గౌడ్, గ్రామం బూత్ అధ్యక్షులు బాలరాజు గౌడ్ సీనియర్ నాయకులు కృష్ణయ్య, మహీంద్రా చారి, బండారి. శివ శేఖర్ రెడ్డి, కృష్ణారెడ్డి, జగత్ రెడ్డి, దశరథం, బాలయ్య దేవేందర్ ,బాల్ రెడ్డి, అంజనేయులు, నాయకులు పాల్గొన్నారు.

'ఉపాధి కూలీల జీవితాలతో చెలగాటమాడుతున్న కేంద్ర ప్రభుత్వం'



జడ్చర్ల : ఉపాధి కూలీల జీవితాలతో చెలగాటమాడుతున్న కేంద్ర ప్రభుత్వం. ఏఐఏ డబ్ల్యుఐ జిల్లా అధ్యక్షులు పి జగన్ అన్నారు. జడ్చర్ల మండల కేంద్రంలోని ఎంపీడీవో భాస్కర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం రోజురోజుకు వారిని ఉపాధికి దూరం చేయాలనే ఆలోచనతో 272 నిర్ణయించి 28 రూపాయలు మాత్రమే పెంచి 300 రూపాయలు ఏప్రిల్ నుంచి అమలు చేయాలని నిర్ణయించడం జరిగింది. పెరిగిన ధరలకు అనుగుణంగా రోజు కూలి 600 రూపాయల నుండి 800 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఈర్లపల్లి యాదయ్య, ఉపాధ్యక్షులు సుందరమ్మ ,పాండు, ఉపాధి కూలీలు బొడ్డు నరసింహ, పోశయ్య తదితరులు పాల్గొన్నారు.

పాలమూరు ప్రెస్ క్లబ్ యూనియన్లకు అతీతం..!

- ప్రెస్ క్లబ్ మీ టీడబ్ల్యూజే/ ఐజేయు ది కాదు..
- విరాహత్ అలీ మిడి మిడి జ్ఞానంతో మాట్లాడం సరికాదు..
- చరిత్ర తెలుసుకుని మట్లాడితే మంచిది..!!
- ప్రెస్ క్లబ్ మాది మా యూనియన్ ది అంటే ఖబర్దార్..

ఊరుకునేది లేదు : వాకిట అశోక్ కుమార్ అధ్యక్షులు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మహబూబ్ నగర్ జిల్లా కమిటీ

నవ తెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మహబూబ్ నగర్ పట్టణం లో ఉన్న ప్రెస్ క్లబ్ యూనియన్లకు అతీతమైనది. ఇది అందరి జర్నలిస్టులది ఏ ఒక్క యునియన్ సొత్తు కాదు మాది మా యూనియన్ ది అని ఎవరైనా ముందుకు వస్తె ఖబర్దార్ అని మహబూబ్ నగర్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు వాకిట అశోక్ కుమార్ మండిపడ్డారు. సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విరాహత్ అలీ అంటే మాకు గౌరవం ఉన్నది ఆ గౌరవాన్ని మీరు పోగొట్టుకోవద్దన్నారు. మహబూబ్ నగర్ పట్టణం లో టిడబ్ల్యూజే ఐజేయు ఆది వారం డిసిసి బ్యాంకు ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో విరాహత్ అలీ మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ మా యూనియన్ ది అని మాట్లాడటం సమంజసం కాదన్నారు. మహబూబ్ నగర్ పట్టణం లో నిర్మించిన ప్రెస్ క్లబ్ భవనం అన్ని యూనియన్ ల జర్నలిస్ట్ లదని గుర్తు చేశారు. 20 సంవత్సరాల క్రితం ఒకే యూనియన్ ఉండింది అందరూ ఓకే యూనియన్ లో పని చేశారు, అందరూ కలసి అప్పటి జిల్లా కలెక్టర్ కు జర్నలిస్టుల మీటింగ్ లకు ఒక భవనం కావాలని విన్నవించుకునీ అర్జీ పెట్టుకుంటే ప్రభుత్వ స్థలమైన డైట్ కాలేజీలో కొంత స్థలం కేటాయించారు. అప్పటి యూనియన్ నాయకులు చందాలు పోగు చేసి ప్రజా ప్రతినిధులు అందరూ సహాయం చేస్తే ప్రెస్ క్లబ్ బిల్డింగ్ నిర్మాణం జరిగిందని గుర్తు చేశారు. ప్రెస్ క్లబ్ ఫౌండర్ లు ఇంకా పత్రిక ఫీల్డ్ లో ఉన్నారని తెలియజేశారు. విరాహత్ అలీ అంత పెద్ద మనిషి పత్రిక ఎడిటర్ మిడి మిడి జ్ఞానంతో మాట్లాడటం ఎంతవరకు సమంజసం అని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన విరాహత్ అలీ గారు మీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులను సంఘం నాయకులు బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాలు విసిరారు. 20 సంవత్సరాలు మీ నాయకుడు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగా ఉంటే మీదయిపోతుందా అని ప్రశ్నించారు. గత 20 సంవత్సరాలుగా మీ నాయకులు కమిటీ సభ్యులు ఎవ్వరికీ అవకాశం ఇవ్వకుండా నూతన సభ్యత్వాలు ఇవ్వకుండా జర్నలిస్టులకు అన్యాయం చేశారన్నారు. ఇదే విషయం నేను విరాహత్ అలీ గారిని అడుగుతున్న.. మీకు జర్నలిస్టుల పట్ల గౌరవం ఉంటే 20 సంవత్సరాలుగా మహబూబ్నగర్ లో ప్రెస్ క్లబ్ కమిటీలు ఎందుకు వేయలేదో కారణం చెప్పాలన్నారు. ఏ బైలా ప్రకారం అయినా రెండు సంవత్సరాల కొక సారి ఎన్నికలు నిర్వహించాలి నూతన కమిటీనీ ఏర్పాటు చేయాలి.. మరి ఇలా ఎందుకు చేయలేదు విరాహత్ అలీ సమాధానం చెప్పాలి .. నిజంగా మీకు మహబూబ్నగర్ ప్రెస్ క్లబ్ గురించి వాస్తవాలు తెలుసునా తెలిస్తే ఈరోజు మీరు ఇలా మాట్లాడే వారు కాదు అన్నారు. ప్రెస్ క్లబ్ మీదే అయితే మీ యూనియన్ పేరు మీద స్థలం కొంటే మీరు కొన్న పత్రలు తీసుకొని రావాలి బహిరంగ చర్చ పెడతాము సవాలు స్వీకరించండి అన్నారు, వాస్తవాలు తెలియకుండా మాట్లాడడం సబబు కాదన్నారు. ప్రెస్ క్లబ్ భవన స్థలం లేకముందు ఓ ప్రైవేటు బిల్డింగ్ కిరాయికి తీసుకొని ప్రెస్ క్లబ్ రిజిస్ట్రేషన్ చేశారు. ఈ విషయమైనా మీకు తెలుసా, ఆ తర్వాత జిల్లా కలెక్టర్ ను కలసి ప్రభుత్వ స్థలం పొంది ప్రెస్ క్లబ్ నిర్మాణం జరిగింది. ఈ విషయమైనా మీకు తెలుసా... నిజానిజాలు తెలుసుకోకుండా మీ యూనియన్ జిల్లా నాయకులు చెప్పిందే మాట్లాడటం ఎంతవరకు సమంజసం అని ఆయన సూటిగా ప్రశ్నించారు.మా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ తరపున జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశాం..

మీ నాయకుడే జర్నలిస్టులను నిండా ముంచింది..!

ప్రెస్ క్లబ్ నిధుల దుర్వినియోగం విషయంలో ఓ యూనియన్ జిల్లా అధ్యక్షుడు నేరుగా షాప్ ల అద్దె వసూలు చేసుకుంటూ కాలయాపన చేస్తుంటే ఇంతవరకు ఒక్కరు కూడా మాట మాట్లాడని మీరు ఇప్పుడు ప్రెస్ క్లబ్ గురించి మాట్లాడటం శోచనీయం. ముఖ్యంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ జిల్లా కలెక్టర్ల చే డీపిఆర్వో ద్వారా నలుగురు అధికారుల తో కూడిన విచారణ కమిటీ వేశారు. ఆ కమిటీ కూడా విచారణ చేసి మంత్రికి, జిల్లా కలెక్టర్ కు రిపోర్టు ఇచ్చింది. ఇంతవరకు ఆ నివేదిక అతిలేదు గతి లేదు. దీనిపై ఒక్క మాట కూడా మాట్లాడని మీ సంఘం నాయకులు ఇప్పుడు ఆ నాయకుని చేతిలో ఉన్న నిధులను ఏ విధంగా బ్యాంక్ ఖాతాలో జమ చేయిస్తారో జిల్లా విలేకరులందరికీ తెలియజేయండి. అదే విధంగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ జర్నలిస్టులకు ఇచ్చిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయంలో నిజమైన విలేకరులకు అన్యాయం జరిగింది. అప్పుడు మీ యూనియన్ ఏం చేసింది. అధికారం ఎక్కడ ఉంటే అక్కడ చిడతలు వాయిస్తూ జొకడం, తప్పెట కొట్టడం తప్ప జర్నలిస్ట్ ల గురించి వారి సంక్షేమం గురించి ఏనాడు కొట్లాడిన పాపాన పోలేదు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ ప్రెస్ క్లబ్ కు ఐదు కోట్లు నిధులు తెచ్చి సుందరంగా తీర్చిదిద్దిన మీ నాయకులు మహబూబ్నగర్ ప్రెస్ క్లబ్ కు చిల్లి గవ్వ కూడా ఎందుకు ఇప్పించ లేకపోయారో మహబూబ్నగర్ జిల్లా జర్నలిస్టులందరికీ తెలపాలి. మీ జర్నలిస్ట్ నాయకుడు కర్నూల్ బుధవార్ పేటలో సిపిఐ నాయకుల సహకారంతో ప్లాట్ పొందుతారు.. మళ్ళీ ఇక్కడ పట్టా పొందారు.. ఇంకో నాయకుడు 523 సర్వే నంబర్ లో పట్టా పొందిన ప్లాట్ ను అమ్ముకున్నారు. మళ్ళీ యెస్వీఎస్ దగ్గర పట్టా పొందారు.. మీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వరరావు మాజీ మంత్రి వెంట ఉండి జర్నలిస్ట్ ల డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలు లిస్ట్ తయారు చేసి స్థానిక లోకల్ జర్నలిస్ట్ లకు మోసం చేసి నాన్ లోకల్ జర్నలిస్టులకు పట్టాలు ఇప్పించింది వాస్తవం కాదా చెప్పాలన్నారు. ఈ మావేశంలో సుందర్ చారి, అనిల్, బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలలు వంటి పూట బడులు నడపాలి: ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ - ఆత్మకూరు



ఆత్మకూరు పట్టణంలో ప్రభుత్వం సూచించిన సమయపాలన పాటించకుండా కొన్ని ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ సూచన వంటి పూట బడి నిర్వహించడం లేదని కావున వంటి పూట బడులు నడపాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవ అన్నారు. సోమవారం వివిధ ఆత్మకూరు పట్టణంలోని వివిధ ప్రైవేట్ పాఠశాలలను సందర్శించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .ఎండలు తీవ్రంగా ఉండటం వలన వాటిని దృష్టిలో పెట్టుకొని ప్రతి పాఠశాలలు వంటి పూట బడులు నడపాలని మార్చి 15 నుండి ప్రభుత్వం ప్రకటించింది ,కానీ కొన్ని ప్రైవేటు పాఠశాలలు సూచనలను పాటించడం లేదన్నారు. కొన్ని పాఠశాలలు రెండు పూటలా బడి నడుపుతున్నాయి, కావున ఒంటి పూట బడులు నడపాలని డిమాండ్ చేశారు. నేనుచో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవ ,మండల నాయకులు అనిల్ ,రమేష్, వెంకటేష్ ,సురేష్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు కలెక్టర్ పండుగ శుభాకాంక్షలు



వనపర్తి :వనపర్తి జిల్లా ప్రజలకు కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఉగాది,రంజాన్ పండుగల శుభాకాంక్షలు తెలిపారు.శ్రీ క్రోధి నామ తెలుగు సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో కొత్త సంవత్సరంలో ప్రజలకు శుభంకలగాలని, ప్రజల ఆశలు ఆకాంక్షలన్నీ నెరవేరాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో వనపర్తి జిల్లా అన్ని రంగాల్లో మెరుగైన అభివృద్ధి సాధించి,ఆదర్శంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.మన సంస్కృతి సంప్రదాయాలు చాటిచెప్పేలా ఉగాది పండుగను సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా,ముస్లిం సోదరులకు జిల్లా కలెక్టర్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మనిషిలోని చెడు భావాల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపుతూ మానవాళికి హితాన్ని బోధిం చే గొప్ప పండుగ రంజాన్ అని పేర్కొన్నారు. ముస్లిం సోదరులు రంజాన్ పండగను ఆనందంతో.. సుఖసంతోషాలతో నిర్వహించుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

పండుగ పూట పస్తులే : వ్యకాస



నవతెలంగాణ - ఆత్మకూర్

పండుగ పూట పూట ఉపాధి కూలీలకు పస్తులే నని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజయ్ అన్నారు. అమరచింత మండల పరిధిలోని ధర్మపూర్ గ్రామంలో సోమవారం ఉపాధి కూలీలతో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజయ్. మాట్లాడుతూ. ఉగాది పండగ ఉన్నప్పటికీ ఉపాధి కూలీలకు మాత్రం మూడు నెలల నుండి వేతనాలు చెల్లించకపోవడంతో ఉపాధి కూలీలు పండగ రోజు పస్తులు ఉండాల్సిన దీనస్థితిలోకి ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి ఉపాధి కూలీలకు బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.గతంలో మాదిరిగానే మార్చి ఏప్రిల్ మే నెలలకు సంబంధించి వేసవి అలవెన్స్ లు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో. పని ప్రదేశంలో ప్రతి కూలికి ఓఆర్ఎస్ ప్యాకెట్ ఇవ్వాలని. టెంట్ల సౌకర్యం ఏర్పాటు చేయాలని. తాగునీరు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు కూలీలు చేసే పనులకు వారం వారం పే స్లిప్పులు ఇవ్వాలని కోరారు. ఏడాదికి 200 రోజుల పని దినాలు. కొలతలతో నిమిత్తం లేకుండా రోజు కూలి 600 ఇవ్వాలని. కూలీలకు ఇన్సూరెన్స్ సౌకర్యం వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో. సంఘం మండల అధ్యక్షులు శంకర్.కురుమూర్తి దాసరి ఆశన్న. జములన్న. తెలుగు సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

వెంకన్న ఆలయంలో భక్తుల కిటకిట

- లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం
- ఘనంగా అమావాస్య పూజలు



నవతెలంగాణ - ధరూర్

కేటిరెడ్డి మండలంలో పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం అమావాస్య సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు పాగగుంట స్వామి దేవాలయం దినదినాభివృద్ధి చెందుతూ భక్తులను అలరిస్తున్నది. ఉదయం దేవాలయంలో పూజారులు అర్చకులు పూజలు అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు ఎండలు ఎక్కువగా ఉన్నందున చలువ పందిళ్ళు వెయ్యడం జరిగింది స్వామి వారి కళ్యాణం మరియు అన్నదాన కార్యక్రమం దాతలు శ్రీ రమ్యా ఇండస్ట్రీస్ అధినేత బండ్ల రాజశేఖర్రెడ్డి నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో దెవలయ కార్యనిర్వహణాధికారి దెవాలయం పెద్దలు తదితరులు పాల్గొన్నారు

లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో అన్నదానం

నవతెలంగాణ - గట్టు



మండల పరిధిలోని మాచర్ల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామిఆలయంలోని అమావాస్య సందర్భంగా మాచర్ల గ్రామానికి చెందిన కంసలి సశ్రీ భాస్కర్ వారి దంపతులు స్వామి వారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మధ్యాహ్నం రెండు గంటలకు ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఆయనతోపాటు ఆలయ కమిటీ పెద్దలు గ్రామసులు యువకులు తదితరులు పాల్గొన్నారు

12న అంబేద్కర్ ఆలోచన పండుగ



నవతెలంగాణ - గట్టు

ఏప్రిల్ 12వ తేదీన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని అంబేద్కర్ ఆలోచన పండగ సభ, ర్యాలీ కార్యక్రమన్ని విజయవంతం చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువ సంఘం జిల్లా అధ్యక్షులు మాచర్ల ప్రకాష్ బలిగేర మోజె అన్నారు. గట్టు మండలం, బలిగేర గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన పండగ సభ కరపత్రాలను ఆవిష్కరించారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఆయన చేసిన సేవలు గుర్తు చేసుకునేందుకు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా అన్ని వర్గాల ప్రజలు తరలివచ్చి అంబేద్కర్ ఆలోచన పండుగను విజయవంతం చేయాలన్నారు.ఏప్రిల్ 12 తారికున ఉదయం 10 అంబేద్కర్ చౌరస్తా నుండి ర్యాలీ కె,ఎస్ ఈవెంట్ హాల్ లో జరుగు అంబేద్కర్ అలోచన పండుగ సభ వరకు ర్యాలీ ఉంటుంది అందరు తప్పకుండా తరలిరావాలిఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువ సంఘం జిల్లా అధ్యక్షులు మాచర్ల ప్రకాష్ బలిగేర మోజెష్. ఆల్ ఇండియా అంబెడ్కర్ యువజన సంఘం గట్టు మండల కన్వీనర్.ఈకార్యక్రంలో హనుమంతు, నవీన్, సాంతు, యేసు, రవి, అనిల్, సత్యకుమార్, సాంతు, చిన్నరాజు, తదితరులు పాల్గొన్నారు

మున్సిపాలిటీలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి



- **జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్**

నవతెలంగాణ - వనపర్తి

ఎండలు తీవ్రంగా ఉన్నందున జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో నీ ప్రధాన కూడళ్ల, జనాలు ఎక్కువగా కలిసే ప్రాంతాల్లో చలివెంద్రాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ తో కలిసి జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లతో తాగు నీటి సరఫరా, వేసవిలో తీసుకోవాల్సిన చర్యల పై సమీక్ష నిర్వహించారు. పట్టణానికి వివిధ పనుల పై వచ్చే ప్రజలు ఎండ తీవ్రతకు తాగు నీటి కొరకు అల్లాడుతుంటారని అలాంటి వారికి చల్లని శుభ్రమైన తాగు నీరు అందించేందుకు చలివెంద్రాలు ఏర్పాటు చేసి శుద్ధమైన తాగు నీరు ఇవ్వాలని సూచించారు.

అందుకు స్థలాలు గుర్తించి వెంటనే అమలు చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ప్రజలకు నల్లాల ద్వారా సరిపడా తాగు నీరు అందించాలని ఎక్కడైనా తాగు నీటి సమస్యలు ఉంటే వెంటనే అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమస్యను గుర్తించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి ఇంటికి నల్లా ద్వారా నే తాగు నీరు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అత్యవసరము అయితే తప్ప తప్పని పరిస్థితుల్లో ట్యాంకర్ల ద్వారా తాగు నీరు అందించాలని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, వనపర్తి మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, కొత్తకోట, అమరచింత, పెబ్బరు, ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

బీటీ రణ దీవె ఆశయాలను కొనసాగిద్దాం

- **సీఐటీయు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు**



నవతెలంగాణ - వనపర్తి

గొప్ప సిద్ధాంతవేత్త అయిన బీటీ రణదీవే గారి ఆశయాలను కొనసాగిస్తామని సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు అన్నారు. కార్మిక ఉద్యమ నేత సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ బీటీ రణదీవే 34వ వర్ధంతిని వనపర్తి జిల్లా కేంద్రంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో సిఐటియు వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్మిక ఉద్యమ నేత సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు బి టి ఆర్ ఒక గొప్ప సిద్ధాంత వేత్త, ఆలోచనపరుడు, మేధావి అన్నారు. పోరాట యోధుడు మార్క్సిజం, లెనినిజం వంట పట్టించుకోని కార్మిక పోరాటాలను ఉధృతం చేసిన మహా గొప్ప మేధావి అన్నారు. శ్రామిక మహిళలని సంఘటితం చేయడంలో మనలో ఉన్న అవ లక్షణాలను పురుషాధిక్యత సమాజం ఫ్యూ డల్ భావజాలానికి వ్యతిరేకంగా స్త్రీలను చిన్నచూపు చూపిన పోరాటం చేసి కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి దోపిడీదారులకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప నాయకుడు అన్నారు. కార్మిక హక్కుల కోసం కనీస వేతనాల కోసం పోరాటం చేసిన ఒక గొప్ప పోరాట యోధుడు అన్నారు .ఈ పది సంవత్సర కాలంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలను తిరగదోడుతూ కార్మిక పొట్టలు కొట్టే విధంగా బిజెపి ప్రయత్నం చేస్తుందన్నారు. అందుకోసమే మతోన్మాద బిజెపిని రాబోయే ఎన్నికలలో కార్మిక వర్గం అంతా కలిసి ఓడించి బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గంధం మదన్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కె .సునీత ,సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, సిఐటియు నాయకులుసి.పుల్లయ్య, జి .బాల స్వామి,ఏ.విజయకుమార్, ఎం. మన్యం, గంధం గట్టయ్య జి బాలపీరు ,జి. రవి తదితరులు పాల్గొన్నారు.

భావన నిర్మాణ రంగానికి ఐరిస్ విధానాన్ని తక్షణమే ప్రవేశపెట్టాలి

- **భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గంధం మదన్,జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్**



నవతెలంగాణ - వనపర్తి

భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ఐరిష్ విధానాన్ని తక్షణమే ప్రవేశపెట్టాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గంధం మదన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్లు డిమాండ్ చేశారు. సోమవారం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఏవో కు భావన నిర్మాణ కార్మికుల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనపర్తి భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న అనేకమంది కార్మికులకు వెల్ఫేర్ బోర్డు కార్డులు నమోదు కొత్త గా రెన్యువల్ చేసుకునే సమయంలో మీ సేవల ద్వారా సాంకేతిక లోపాలు ఉన్నాయని కార్మికుల వేలిముద్రలు పడక కార్డును కోల్పోతున్నారని తద్వారా కార్మికులకు అందాల్సిన సంక్షేమ పథకాలు అర్హత కోల్పోతున్నారని గంధం మదన్, బొబ్బిలి నిక్సన్ చెప్పారు. ప్రమాద మరణానికి ప్రస్తుతం 6 లక్ష గాను 10 లక్షలు పెంచాలని, సహజ మరణానికి ఇస్తున్న లక్ష రూపాయలను ఐదు లక్షలకు పెంచాలన్నారు. దహన సంస్కరణల ఖర్చు ప్రసూతి వివాహ కానుకలను 30 వేల నుండి లక్షకు పెంచాలని డిమాండ్ చేశారు. వెల్ఫేర్ బోర్డు అడ్వైజర్ కమిటీ కార్మిక సంఘాల ప్రతినిధులతో నియమించాలన్నారు. బోర్డు నిధుల దుబారాలను అరికట్టాలని వారు చెప్పారు. ఖాళీగా ఉన్న ఏసీఎల్ డి సి ఎల్ జూనియర్, సీనియర్ అసిస్టెంట్ల పోస్టులను భర్తీ చేయాలన్నారు. కేంద్ర చట్టంలో ఉన్న పెన్షన్ స్కాలర్షిప్ గృహవసతి అడ్డాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

గత ప్రభుత్వము అసెంబ్లీలో ప్రకటించిన లక్ష మోటార్ సైకిల్ అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు వెంటనే ఇవ్వాలని విన్నవించారు. పెండింగ్ లో ఉన్న నష్టపరిహారాలకు తక్షణమే నిధులను విడుదల చేయాలన్నారు. 1998 సెస్ చట్టం సెస్సు నిధులను సమర్థవంతంగా వసూలు చేయా లన్నారు. కొత్త సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సి పుల్లయ్య, జి హనుమంతు, జి బాల పీరు, సహాయ కార్యదర్శి జి రవి, జి రత్నయ్య, మన్యం, ఆంజనేయులు, ఎల్లన్న తదితరులు పాల్గొన్నారు.

పండుగ పూట తాగునీటి సమస్య రావద్దు

- **జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్**

నవతెలంగాణ - వనపర్తి



పండగల పూట గ్రామాల్లో తాగు నీటి సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవో లు, ఎంపిఒ లు, మిషన్ భగీరథ ఎ. ఈ లతో గ్రామాల్లో తాగు నీటి సరఫరా పై వెబ్ ఎక్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఏ ఒక్క గ్రామంలో తాగు నీటి సమస్య రావద్దని, ఎస్.డి.ఎఫ్ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి తాగునీటి సమస్య లేకుండా చూసుకోవాలని ఆదేశించారు.వేసవి కాలాన్నీ దృష్టిలో ఉంచుకొని నీటి సరఫరాలో సమస్యలు రాకుండా అవసరమైతే ప్రైవేట్ వ్యవసాయ బోర్లు లీజు కు తీసుకోవాలని అదేశించారు. ఏమైనా సమస్యలు వస్తె వెంటనే అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ దృష్టికి తీసుకుపోవాలని సూచించారు. అంతకు ముందు అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ వెబ్ ఎక్స్ ద్వారా మండల స్థాయి అధికారులకు తాగు నీటి సరఫరా, ఎస్.డి.ఎఫ్ పనుల పురోగతి పై సమీక్ష నిర్వహించారు. మిషన్ భగీరథ ఈ.ఈ మేఘా రెడ్డి, మండల ప్రత్యేక అధికారులు, ఆర్ .డబ్లు.ఎస్ ఎ.ఈ లు ఎంపీడీవో లు, ఎంపీఒ లు, తదితరులు వెబ్ ఎక్స్ మీటింగ్ లో పాల్గొన్నారు.

చెరువు మురుగు కాలువ ఇబ్బందులు తీర్చాలని వినతి

నవతెలంగాణ - ఆత్మకూరు

అమరచింత మున్సిపాలిటీలోని చెరువు కాలువ ఇబ్బందులు తీర్చాలని సోమవారము ఆవార్డు ప్రజలు మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అమరచింత మున్సిపాలిటీలోని మూడు, నాలుగు, ఎనిమిది, వార్డుల లో నిర్మించిన చెరువు కాలువ ద్వారా ప్రవహిస్తున్న నీరు నిలువ ఉండటం, అదే సమయంలో మూడో వార్డు పరిధిలో గల దాదాపు 200 కుటుంబాల కు చెందిన వారికి చెరుకు నీరు నిల్వ ఉండటం వల్ల ,వాటిలో వర్షాల నీరు, చెత్త చేరడం వలన, మురుగు తీవ్రమై దుర్గంధం వ్యాపిస్తున్నది. ముఖ్యంగా దోమలు, ఈగల వలన పందులు కుక్కలు మురుగు నీళ్లలో సంచరించడం వల్ల దుర్గంధం వాసన వస్తున్నది, అదే విధంగా ఆ పరిసరాలు ప్రజలు రోగాల బారిన పడుతున్నారు ,కావున అమరచింత మున్సిపాలిటీ గా మారి నాలుగేళ్లు గడిచిపోయింది .ఇట్టి విషయంపై గతంలో వినతి పత్రాలు ఇచ్చిన స్పందించలేదు, కావున మూడు వార్డుల ప్రజలను ఇబ్బందులను గురి చేస్తున్న చెరువు కాలు కింద అధునాతనమైన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నేర్పించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఆయా వార్డువాసులు కే నాగన్న, రాజన్న ,తిరుపతయ్య, భరత్ ,శ్రీనివాసులు, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.



శ్రమదానంతో రోడ్డు ఏర్పాటు

నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని ఆరేపల్లి గ్రామస్తులు పక్కనే గద్వాల కు వెళ్లాలంటే కృష్ణానది అడ్డుగా ఉంటున్నది, ప్రస్తుతం వేసవి కావడంతో కృష్ణానది పూర్తిగా వట్టిపోయింది ,దీనితో ఆరేపల్లి గ్రామస్తులు గద్వాల వెళ్లాలంటే ఆత్మకూరుకు వచ్చి వెళ్లాలి, అలా వెళ్లినట్లు 50 కిలోమీటర్ల దూరం అవుతుంది కావున నేరుగా గద్వాలకు వెళ్లడం కోసం గ్రామస్తులు అంత ఏకమై కృష్ణా నదిలో గద్వాలకు వెళ్ళటం గాను రోడ్డును చదును చేసుకున్నారు. దానిపై నడిచి వెళ్లడం, బైకులపై వెళ్లవచ్చు ఇలా వెళ్లడం వలన 50 కిలోమీటర్ల దూరం తక్కువవుతుందని గ్రామస్తులు తెలిపారు. ఇలా తాత్కాలిక బాటను ఏర్పాటు చేసుకోవడం వలన సమయం, డబ్బులు, ఆదవుతాయని గ్రామస్తులు తెలిపారు.



వాహనాలు తనిఖీ చేసిన పోలీసులు



నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణ సమీపంలో సోమవారం సాయంత్రం కొత్తకోట రోడ్డు పై జంక్షన్ దగ్గర ఎస్సై నరేందర్ మరియు వారి సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎటువంటి ధృవపత్రాలు లేని వాహనాలపై జరిమానా విధించినట్లు ఎస్ఐ నరేందర్ పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఏఎస్ఐ బీచుపల్లి, పోలీస్ కానిస్టేబుల్ రాములు ,తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరా పై కంట్రోల్ రూమ్ ఏర్పాటు

నవతెలంగాణ - పెబ్బేరు

పెబ్బేరు మున్సిపాలిటీలో తాగునీటి సరఫరా పై ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. ప్రస్తుత వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని పట్టణ ప్రజలందరికీ తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఏర్పడకుండా కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయవలసినగా డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, తెలంగాణ, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ఆదేశాలు జారిచేశారు.వారి ఆదేశాల మేరకు పురపాలక సంఘ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరిగినది అన్నారు. కంట్రోల్ రూమ్ నెంబర్ లు 9533332326 మరియు 9949232367 ద్వారా ఉదయం 6:00 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు పట్టణ ప్రజలకు త్రాగునీటి సరఫరా లో ఏమైనా ఇబ్బందులు ఏర్పడితే వెంటనే పైన తెలిపిన ఫోన్ నెంబర్లకు ఫిర్యాదు చేసినచో మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి మీ యొక్క తాగునీటి సమస్యలను పరిష్కరించగలరు అని కమిషనర్ తెలిపారు.

జిల్లా ప్రజలందరికీ నూతన తెలుగు సంవత్సరాది ఉగాది శుభాకాంక్షలు



నవతెలంగాణ- కందనూలు

తెలుగు ప్రజలకు నూతన సంవత్సరాది అయిన ఉగాదిని ప్రతి ఒక్కరు ఆనందంగా జరుపుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు వారికీ ఉగాది పండగా ఎంతో ప్రాముఖ్యము కలదని తెలిపారు. అందరు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో విలసిల్లాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఉగాది పండుగను కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని సూచించారు.

చెన్నకేశవస్వామి దేవాలయం నిర్మాణానికి ఆర్థిక సహాయం

కల్వకుర్తి : కల్వకుర్తి మండలంలోని ముకురాల గ్రామంలో చెన్నకేశవ స్వామి దేవాలయం నిర్మాణానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆర్థిక సహాయం ప్రకటించారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు దేవాలయం నిర్మాణానికి అవసరమైన దాదాపు 100 బస్తాల సిమెంటును సోమవారం కొనుగోలు చేసి దేవాలయం నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో దేవాలయాల అభివృద్ధికి ఐక్యత ఫౌండేషన్ ద్వారా కృషి చేస్తున్నట్లు చెప్పారు. దేవాలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేసింది గాను గ్రామస్తులు, దేవాలయం కమిటీ సభ్యులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రతాపరెడ్డి, మల్లేష్, సతీష్, శ్రీను, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని మరికల్ గ్రామంలో ఎంజిఎన్ఆర్ ఈజీఎస్ కింద మంజూరైన 33 లక్షల సీసీ రోడ్డు నిర్మాణపు పనులను ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్ల నిర్మాణం పనులలో నాణ్య తలో అవకతవకలు పాల్పడితే సాయం చేయలేదన్నారు. నాణ్యత లోపం లేకుండా పనులు పూర్తి చేయాలని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ కాంట్రాక్టర్ కు సూచించారు. ఆయన వెంట దేవుని తిరుమలాపూర్ మాజీ సర్పంచ్ వి. సత్యం, గంట్రావ్ పల్లి సర్పంచ్ పగడాల చిన్నయ్య, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

కోడేరు : పారిశుద్ధ్య కార్మికులకు చెల్లించే వేతనాలను ప్రతినెలా సక్రమంగా ఇచ్చి ఆదుకోవాలని సోమవారం ఎంపీడీవో శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులు మాట్లాడుతూ గత మూడు నెలల నుంచి వేతనాలు రావడం లేదని వెంటనే పెండింగ్ వేతనాలను చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈనెల 11 వ తారీకు నుంచి విధులను బహిష్కరిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు సాయిబాబు, మహేష్, బాలస్వామి, లక్ష్మయ్య, ఎల్లమ్మ తదితరులున్నారు.

ఉపాధి కూలీలందరికీ పెండింగ్ బిల్లులు చెల్లించాలి

కందనూలు : జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో పనిచేస్తున్న కూలీలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం తరపున జిల్లా బృందం పిడి ఓబులేసుకు సోమవారం అందజేశారు.ఎండల తీవ్రత ఎక్కువైన నేపథ్యంలో పని ప్రదేశంలో కూలీలకు త్రాగునీటి వసతి టెంటు మెడికల్ కి ఇట్లు తక్షణమే అందజేయాలని పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలన్నారు.జిల్లాలో ఎక్కడ కూడా మంచినీటి వసతి టెంట్లు నీడ సౌకర్యం కల్పించడం లేదని పిడి ముందు బృందం ఆందోళన వ్యక్తం చేసింది.సమస్యలు తక్షణమే పరిష్కరించకపోతే ఈ నెల 15న అన్ని మండల కార్యాలయాల ముందు కూలీలను సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించింది.సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేసిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి నరసింహ, జిల్లా నాయకులు వెన్నుపోతుల కాశన్న, నందిపేట భాస్కర్, మధు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్ వితరణ

కందనూలు : నాగర్ కర్నూల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వెయ్యి లీటర్ల వాటర్ ట్యాంక్ ను నాగర్ కర్నూల్ హౌసింగ్ బోర్డుకాలనీ లో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి ముఖ్య అతిథి మాజీ గవర్నర్ రాధాకృష్ణ చేతుల మీదుగా అందజేశారు. ముఖ్య అతిథిగా హాజరైన మాజీ గవర్నర్ రాధాకృష్ణ మాట్లాడుతూ దేవాలయ కమిటీ సభ్యుల కోరిక మేరకు భక్తుల సౌకర్యం కోసం నీటి నిల్వ కొరకు వాటర్ ట్యాంక్ ను అందజేశామని, దేవాలయాలు, పాఠశాలులు ఇంకా ప్రజల సేవ కోసం పనిచేస్తున్న ఏ ఇతర సంస్థ కయినా వాటర్ ట్యాంకర్స్ అవసరం ఉంటే లయన్స్ క్లబ్ సభ్యులను సంప్రదించాలని కోరారు. క్లబ్ అధ్యక్షులు రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ నేను అధ్యక్షునిగ భాధ్యతలు తీసికొన్నప్పటినుండి ఈరోజు వరకు సుమారు 20 వాటర్ ట్యాంకులు పట్టణం మరియు పరిసర ప్రాంత పాఠశాలకు పంపిణీ చేసామని తెలిపారు.కార్యక్రమం లో క్లబ్ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,మాజీ గవర్నర్ రాధా కృష్ణ తో పాటు మాజీ అధ్యక్షులు దొడ్ల రాజవర్దన్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, ప్రేమకుమార్ రెడ్డి లు ఆలయ కమిటీ అధ్యక్షులు మలిశెట్టి నర్సింహ, కోశాధికారి బాలకృష్ణ ఆలయ కమిటీ సభ్యులు, ప్రధాన పూజారి అశోక చార్యులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

ఉప్పునుంతల : ఉప్పునుంతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డాక్టర్ తారా సింగ్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న రోగులను పరామర్శించి చికిత్స అందుతున్న తీరును అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వైద్యులు, వైద్య సిబ్బందిచే సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని ఎండలు తీవ్రంగా ఉన్నందున వైద్య సిబ్బంది 24 గంటలు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. అదేవిధంగా ఆస్పత్రిలో డెలివరీ కేసుల సంఖ్యను పెంచాలని తెలిపారు. ఆస్పత్రిలోని పలు రికార్డులను పరిశీలించారు.కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రమాకాంత్, ఫార్మసిస్ట్ శ్రీనివాసులు, నర్సింగ్ ఆఫీసర్స్ ఉత్పల్, వెంకటమ్మ, రేణమ్మ, నజీర్ పాల్గొన్నారు.

లోకసభ మైనార్టీ ఆర్డినేటర్ అబ్జర్వర్ ఎండి నజీర్ ఎన్నిక

బిజినేపల్లి : గ్రామ నివాసి అయిన ఎండి నజీర్ నాగర్ కర్నూల్ లోకసభ మైనార్టీ కోఆర్డినేటర్‌గ ఆల్ ఇండియ. కాంగ్రెస్ కమిటీ మైనారిటీ విభాగం నియ మించారు. కావున మండలంలోని మైనార్టీ ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. నాకు ఈ ఎన్నికకు సహకరించిన పెద్దలు ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల రాజేష్ రెడ్డి మైనార్టీ జిల్లా అధ్యక్షులు హబీబ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు అదేవిధంగా నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పజెప్పిన వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు

విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

కల్వకుర్తి : మండలంలోని పంజుగుల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో సోమవారం ప్లేట్లు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ తదితరులు పాల్గొని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న దాదాపు 100 మంది విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు దార గణేష్, కోశాధికారి గోవిందు, కమిటీ చైర్మన్ కిషన్, కొండూరు కృష్ణయ్య, ఉమాదేవి పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించండి

బిజినేపల్లి : మండలం పాలెం మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం యందు స్పెషల్ ఆఫీసర్ ఎన్ భాష పెండింగ్ వేతనాలపైన వినతిపత్రాన్ని యూనియన్ జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చిన్న బీరయ్య ,తీగల సువర్ణ గ్రామ పంచాయతీ సిబ్బంది స్వామి రెడ్డి కృష్ణయ్య కురుమయ్య బుచ్చయ్య, కొండయ్య ,శ్రీశైలం, రామేశ్వరమ్మ ,బంగారమ్మ అంజనమ్మ ,తదితరులు పాల్గొన్నారు

'ప్రజా సంక్షేమమే నా ప్రథమ కర్తవ్యం'

ఊరుకొండ : ప్రజా సంక్షేమమే పరమావధిగా భావించి రాజకీయాల్లోకి వచ్చానని.. ప్రజల క్షేమమే నా యొక్క ప్రథమ కర్తవ్యం అని.. ఆపదలో ఉన్న బడుగు బలహీన వర్గాల పేద వారికి అండగా నిలబడతానని జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి అన్నారు. సోమవారం ఊరుకొండ మండలం జకినాలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల ఠాగూర్ తండా నుండి చెన్నయ్య గుట్ట వరకు రోడ్డు నిర్మాణానికి గాను ఠాగూర్ తండాకు చెందిన పలువురు నాయకులు ఆర్థిక సాయం కోరగా జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి తక్షణమే స్పందించి తన వంతుగా 10వేల ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా మండల పరిధిలోని రాంరెడ్డి పల్లి గ్రామంలోగల బొంగు గుట్ట మీద వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి వారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని అన్నదానం కార్యక్రమానికి యువకిశోరం డైనమిక్ లీడర్ జకినాలపల్లి తలసాని అనిల్ రెడ్డి తనవంతుగా రు.10 వేల116/- లను విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో రమావత్ రవి, సాగర్, లచ్చిరామ్, నాను లాల్, రమేష్ నాయక్, గ్రామ ప్రజలు, భక్తులు, పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ

నవ తెలంగాణ- కందనూలు

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మొదటి, రెండోవ అంతస్తుల గల వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయాలను కలెక్టర్ ఉదయ్ కుమార్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఒక్కో శాఖ వారీగా అధికారులు, సిబ్బంది హాజరును పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సమగ్ర శిక్ష కార్యాలయ సూపరింటెండెంట్ సుజాత అనధికారికంగా విధులకు గైరుహాజరు కావడాన్ని గమనించిన కలెక్టర్, సదరు ఉద్యోగికి మెమో జారీ చేయాలని కలెక్టరేట్ అధికారి బాల్రాజ్ ను ఆదేశించారు. డిఎంహెచ్ఓ, ఉద్యాన శాఖ, డీపీఓ, డీటీడబ్ల్యుఓ, డీఎస్ఓ, డీఈఓ, డి ఎం సివిల్ సప్లై, మిషన్ భగీరథ, డీసీఓ, జిల్లా ఎస్సీ వెల్ఫేర్ శాఖ, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ, తదితర శాఖలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆయా కార్యాలయాల్లో సిబ్బంది గైర్హాజరు, ముందస్తు అనుమతి సమయపాలన తీరును గమనించారు. సమయపాలన పాటిస్తూ, శ్రద్ధగా విధులు నిర్వర్తించాలని సూచించారు.అనధికారికంగా కార్యాలయాలకు సిబ్బంది గైర్హాజరైతే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.కార్యాలయాలతో పాటు, పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని హితవు పలికారు. కలెక్టర్ వెంట సిపిఓ భూపాల్ రెడ్డి, కలెక్టరేట్ డిటి బాలరాజ్, పిఎస్ ఖాజా తదితరులు ఉన్నారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా వరి కొనుగోలు నిర్వహించాలి

- రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ డిఎస్ చౌహాన్



నవతెలంగాణ కందనూలు

జిల్లాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, సిఎంఆర్ బియ్యం సప్లై పై సోమవారం సాయంత్రం హైదరాబాదు నుండి రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ డిఎస్ చౌహన్ అదనపు కలెక్టర్లు, జిల్లా పౌరసరఫరాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహన్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించి, కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలని అధికారులను ఆయన ఆదేశించారు. 2023-24 సంవత్సరానికి సంబంధించిన సీఎంఆర్ బియ్యాన్ని వెంటనే ఎఫ్ సి ఐ కి అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కే సీతారామారావు మాట్లాడుతూ.....నాగర్ కర్నూలు జిల్లాలో ఒక లక్ష 10 మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు అంచనా వేయడం జరిగిందని, అందుకుగాను జిల్లావ్యాప్తంగా అన్ని వసతులతో 199 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 27 లక్షల 50వేల గన్ని బ్యాగులు అవసరం అవ్వగా జిల్లాలో 23 లక్షల 72 వేల 500 గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులకుఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా 2023-24 సంవత్సరానికి సంబంధించిన 49 వేల మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యాన్ని గడువులోగా ఎఫ్సిఐకి అందించేలా చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్, డిఎం సివిల్ సప్లై బాలరాజ్ పాల్గొన్నారు.

కోర్టు భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతి

నవతెలంగాణ -కల్వకుర్తి

కల్వకుర్తి పట్టణంలోని కోర్టు భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరి వర్షాకాలం వస్తే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ బార్ అసోసియేషన్ సభ్యులు సోమవారం స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ని కోరారు. హైదరాబాదులోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి ఆయనకు వినతిపత్రం అందజేశారు. కోర్టు భవనం లోకి వర్షపు నీరు ప్రవేశించి విలువైన పత్రాలు వర్షానికి తడిసిపోవడం వల్ల కక్షిదారులు



తీవ్రంగా నష్టపోతున్నారని ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల కోడ్ ఉన్నందున జూన్ 4 వరకు ఏమీ చేయలేనని ఎన్నికల కోడ్ తర్వాత భవన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.

-బార్ అసోసియేషన్ సభ్యులను సన్మానించిన ఎమ్మెల్యే

కల్వకుర్తి బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఇటీవల ఏర్పడింది. అధ్యక్షునిగా ఎన్నికైన వెంకటరమణ తో పాటు, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ రాజు తో పాటు సభ్యులను ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో న్యాయవాదులు భాస్కర్ రెడ్డి, రాంగోపాల్, ప్రశాంత్, జయంత్ కుమార్, నరేష్ తదితరులు ఉన్నారు.

కందికొండ రామస్వామి ఆశయాలను కొనసాగిస్తాం: సీపీఐ(ఎం)

నవ తెలంగాణ కందనూలు

.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కందికొండ రామస్వామి ఆశయాలను కొనసాగి స్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు అన్నారు సోమవారం జిల్లా కార్యాలయంలో కందికొండ రామస్వామి 18వ వర్ధంతిని నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన సాయుధ రైతాంగ పోరాటాన్ని ఈ ప్రాంతంలో నిర్మించడంలో కీలకపాత్ర పోషించాడని ఉన్నారు



కొరియర్గా పనిచేస్తూ అనేకసార్లు జైలు పాలు అయ్యారన్నారు. దాదాపు 20 సంవత్సరాలు ప్రజా ప్రతినిధిగా ఉన్న మచ్చలేని నాయకునిగా రామస్వామి నిలిచారన్నారు. నాగర్ కర్నూల్ పట్టణ అభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలు ఆయన ప్రజాప్రతినిధిగా ఉన్నప్పుడు చేశాడని అన్నారు నాగర్ కర్నూల్ ప్రాంతంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టును నిర్మించడంలో కీలక పాత్ర పోషించారని ఆయన వేసిన పునాదులే నేడు పార్టీ అభివృద్ధికి దోహదపడుతున్నాయన్నారు. నాగం కర్నూల్ ప్రాంతంలో ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసినప్పుడే రామస్వామికి ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ మాజీ ఎంపిటిసి యాదయ్య నాయకులు మోహన్ నరసింహ వెంకటస్వామి లింగం మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మొదటి విడత ఎన్నికల శిక్షణ తరగతులు

నవ తెలంగాణ- కంద నూలు

లోక్ సభ ఎన్నికలను పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని పోలింగ్ రోజున నిర్వహించాల్సిన విధులు, బాధ్యతలపై ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్,అన్నారు.



సోమవారం ఐ డి ఓ సి సమావేశ మందిరంలో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధులు, బాధ్యతలపై ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి అధ్యక్షతన నిర్వహిచారు. నాగర్ కర్నూల్ ,కోల్లాపూర్, కల్వకుర్తి ,అచ్చంపేట్ , పీవో, ఏపీవో లకు శిక్షణా కార్యక్రమ ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో శిక్షణ నోడల్ అధికారి గోపాల్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ సంబంధానికి నిండు ప్రాణం బలి ?

- నమ్మించి వివాహిత గొంతు నులిపి చంపిన నిందితుడు
- వెలుగొండ శివారులో వెలుగు చూసిన ఘటన
- పోలీసులకు లొంగిపోయిన నిందితుడు
- సంఘటనా స్థలాన్ని పరిశీలించిన డిఎస్పీ ,సీఐ ఎస్ఐలు



నవతెలంగాణ- బిజినేపల్లి

వివాహేతర సంబంధం మోజులో ఓ యువతిని నమ్మించి తన వ్యవసాయ పొలంలోకి తీసుకెళ్లి గొంతు నిలిపి చంపిన సంఘటన సోమవారం వెలుగొండ గ్రామ శివారులో వెలుగులోకి వచ్చింది. ఈ హత్యకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని వట్టెం గ్రామపంచాయతీ పరిధిలోగల కల్వకుంట తాండకు చెందిన మోతి కూతురు చిట్టెమ్మ 28 ఖిల్లా ఘనపూర్ మండలం మామిడి మాడ గ్రామానికి చెందిన రమేష్ అనే వ్యక్తికి ఇచ్చి వివాహం జరిపించారు. కాగా రెండు సంవత్సరాలు మామిడి మాడ గ్రామంలో ఉన్న కూతురు గర్భం దాల్చిందని అనారోగ్యం కారణం చేత గర్భసంచిని తీసేయడంతో కూతురు ఆమె అల్లుడు రమేష్ లను బిజినేపల్లిలో ఓ ఇల్లు అద్దెకిప్పించి ఉంచారని అదే క్రమంలో బిజినపల్లి గ్రామానికి చెందిన శివకుమార్ అనే వ్యక్తితో చిట్టెమ్మకు పరిచయం ఏర్పడి వివాహేతర సంబంధానికి దారి తీసినట్లు తెలిపారు .కొద్ది రోజుల తర్వాత శివకుమార్ వేదింపులకు పాల్పడడంతో జడ్చర్లలో నివాసం ఉంచారని అయినా కూడా శివకుమార్ చిట్టెమ్మను ఫోన్లు చేసి వేధించడంతో ఆదివారం ఉదయం వట్టెం గ్రామంలోని తన తల్లి దగ్గరకు వచ్చిందని తల్లి సర్ది చెప్పి జడ్చర్లకు పంపించిందని సాయంత్రం తిమ్మాజిపేటలో ఉన్నానని తన తల్లికి ఫోన్ చేసిందని ఆ తర్వాత ఫోను స్విచ్ ఆఫ్ రావడంతో ఆదివారం ఉదయం అనుమానం వ్యక్తం చేసిన కుటుంబ సభ్యులు వెలుగొండ శివారులోని శివకుమార్ పొలం వద్ద వెతకడంతో శవం కనబడినట్లు తెలిపారు. కాగా నిందితుడు చిట్టమను సాయంత్రం తన పొలంలోకి తీసుకెళ్లి రాత్రికి అక్కడే గడిపి గొంతు నులిమి హత్య చేసి పొలంలో ఉన్న పత్తి చెత్త లో దాచిపెట్టి నాగర్ కర్నూల్ పోలీస్ స్టేషన్లో లొంగిపోయినట్లుపోలీసులు తెలిపారు సంఘటన స్థలాన్ని నాగర్ కర్నూల్ డి.ఎస్.పి శ్రీనివాసులు సీఐ కనకయ్య ఎస్సై నాగ శేఖర్ రెడ్డిలు పరిశీలించారు మృతురాలు తల్లి మూతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నెల రోజులపాటు ఎంతో పవిత్రంగా ఉపవాస దీక్షలు చేసిన ముస్లిం సోదరులకు అభినందనలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగను జరుపుకోవాలని కోరారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ఆయన విందు ఆరగించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్, జెడ్పి వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, కౌన్సిలర్ ఎజాస్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అచ్చంపేట : పట్టణంలోని ఎం ఎస్ ఎన్ ఎక్సెంట్ గ్రామర్ హై స్కూల్ ఆధ్వర్యంలో ఎక్సలెంట్ గ్రామర్ హై స్కూల్ చైర్మన్ సీఎం రెడ్డి ఆధ్వర్యంలో రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులకు , పాఠశాల సిబ్బందికి, ఉద్యోగులకు మొత్తం 500 మంది సభ్యులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. కార్యక్రమంలో ఉప్పునుంతల జడ్పిటిసి ప్రతాపరెడ్డి, అచ్చంపేట జడ్పిటిసి మంత్రియా నాయక్, మజీద్ కమిటీ అధ్యక్షులు సిద్ధిక్, ప్రిన్సిపల్ శ్రీనివాసరావు , సిబ్బంది మన్సూర్ ఖాన్ తదితరులు ఉన్నారు.

కళాకారులకు ఆర్థిక సహాయం

తిమ్మాజీపేట : బ్రహ్మంగారి వీధి నాటకం ప్రదర్శిస్తున్న కళాకారులకు 10 వేల రూపాయల ఆర్థిక సాహయం అందజేసి తన అభిమానాన్ని చాటుకున్నాడు మనోహర్. మండల పరిధిలోని మారేపల్లి గ్రామంలో కళాకారులు మూడు రోజులుగా వీర బ్రహ్మంగారి నాటకం ప్రదర్శిస్తున్నారు. కళాకారులు విజ్ఞప్తి చేయడంతో స్పందించిన నేరెళ్లపల్లి మనోహర్ 10000 నగదు ఆర్థిక సాయం అందజేసి గ్రామస్తుల అభినందనలు అందుకున్నారు.

మొక్కు తీర్చుకున్న మాజీ ఎంపీపీ

కోడేరు : కురుమూర్తి స్వామి దేవస్థానంలో కోడేరు మండల మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త రామ్మోహన్ రావు మొక్కు తీర్చుకున్నారు.ప్రియతమ నాయకులు మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు కుడి భుజం కోడేరు మండలం మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తా రామ్మోహన్ రావు సోమవారం కురుమూర్తి స్వామి దేవస్థానంలో మెట్టు మెట్టుకు కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రియతమ నాయకులు జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రజల ఆశీర్వాదంతో అధిక మెజార్టీతో గెలిచి రాష్ట్రంలో ఉన్నత మంత్రి స్థానం పొందితే మెట్టు మెట్టుకు కొబ్బరికాయలు కొట్టి మొక్కు చెల్లిస్తానని ఎన్నికల ప్రచారం సందర్భంగా శ్రీ కురుమూర్తి స్వామికి మొక్కుకోవడం జరిగింది. అనుకున్నట్టుగానే జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అధిక మెజార్టీతో గెలిచి రాష్ట్రంలో మంత్రి పదవి రావడంతో సోమవారం శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానంలో మొక్కు తీర్చుకోవడం జరిగిందని అన్నారు.వారి వెంట కాంగ్రెస్ పార్టీ కోడేరు మండల కార్యకర్తలు, నాయకులు, అభిమానులు ఉన్నారు.

సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలి. ఎంపీపీ

ఊరుకొండ : గ్రామాలలో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్న సమయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సంతృప్తికరంగానే సాగిందనిపించారు. సోమవారం ఊరుకొండ మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఎంపీపీ బక్క రాధ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల సర్వ సభ్య సమావేశంలో మండలములోని అన్ని శాఖల అధికారులు తమ శాఖల యొక్క ప్రగతి నివేదికలు చదివి సభకు వివరించినారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని.. ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని ముఖ్యంగా ప్రజలకు తాగునీటి కొరత ఏర్పడకుండా చూడాలని ఎంపీపీ సూచించారు. సమావేశములో ఎంపీటీసీ సభ్యులు కల్మిచర్ల గోపాల్ గుప్తా, కో-ఆప్షన్ నెంబర్ ఖలీమ్ పాష, ఎంపీడీవో విజయ్ కుమార్, ఎంపిఓ వెంకటేష్, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, ప్రత్యేక అధికారులు, పాల్గొన్నారు.

నేడు మూల్యాంకనం కేంద్రానికి సెలవు

నవతెలంగాణ - కందనూలు

జిల్లాలో జరుగుతున్న పదో తరగతి మూల్యాంకనం కేంద్రానికి ఏప్రిల్ 9 తేదీన ఉగాది పండుగ, 11 తేదీన రంజాన్ పండగలను పురస్కరించుకొని మంగళ, గురువారాల్లో సెలవు ప్రకటించారు. ఈ రెండు పండుగలు సందర్భంగా సెలవు ఉంటుందని మిగతా రోజులు యథావిధిగా మూల్యాంకనం కేంద్రంలో ఉపాధ్యాయులు విధులు నిర్వహించాల్సి ఉంటుందని నాగర్ కర్నూల్ డీఈఓ గోవిందరాజులు తెలిపారు. నాగర్ కర్నూల్ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం 6వ రోజు సోమవారం 23,161 జవాబు పత్రాలను మూల్యాంకనం చేయడం జరిగిందన్నారు. 609 మంది ఉపాధ్యాయులు పదో తరగతి స్పాట్లో పాల్గొని సోమవారంతో మొత్తం 99019 జవాబు పత్రాలను మూల్యాంకనం చేయడంతో 65 శాతం ప్రక్రియ పూర్తయిందని డిఇఓ తెలిపారు.

ప్రజావాణి కి 6 ఫిర్యాదులు

నవతెలంగాణ -నాగర్‌కర్నూల్ రూరల్

సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ ఆఫీసులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి, జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 06 మంది ఫిర్యాదు దారులు వారి ఫిర్యాదులు వచ్చాయనిజిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు,.అనంతరం ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ స్వయంగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత పోలీసు అధికారులతో, ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మృతుని కుటుంబాన్ని ఎంపీపీ పరామర్శ

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని వెన్న చర్ల గ్రామంలో ఆదివారం అనుమానాస్పద స్థితిలో ఖానాపురం జ్ఞానేందర్ గౌడ్ అనే యువకుడు మృతి చెందాడు. విషయం తెలిసిన ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ గ్రామానికి వెళ్లి మృతుడు జ్ఞానేందర్ గౌడ్ పార్థిక దేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి సింగల్ విండో మాజీ చైర్మన్ డి. బాలస్వామి,గంట్రావుపల్లి సర్పంచ్ పగడాల చిన్నయ్య, వెన్న చర్ల గ్రామ ఎంపీటీసీ డి రవికుమార్, ఉప సర్పంచ్ భీరం భాస్కర్ రెడ్డి, గుర్రం శ్రీనివాసులు,సురేష్ గౌడ్,ముచ్చపోతు శంకర్, ఇరుగుదిండ్ల మల్లేష్, అలాగే గ్రామం ప్రజలు పాల్గొని నివాళులర్పించారు.

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఓడించాలి : డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్

నాగర్ కర్నూల్ రూరల్ : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలని ,సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చే అబద్ధపు హామీలు, మ్యానిఫెస్టోలు నమ్మి ప్రజలెవరూ మోసపోవద్దనీ భారత రాష్ట్ర సమితి నాగర్ కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి డా.ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ అన్నారు.జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చే అబద్ధపు హామీలు, మ్యానిఫెస్టోలు నమ్మి ప్రజలెవరూ మోసపోవద్దనీ, ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా గారడీల పాలన సాగిస్తు న్నారని విమర్శించారు. పార్లమెంటు ఎన్నికలు వంద రోజుల అబద్దాల కాంగ్రెస్ ప్రభుత్వ పాలన, పదేళ్ల నిజమైన పాలన అందించిన భారాసల మధ్య జరుగు తున్నాయన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్టం సస్యశ్యామలం అయిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ పాలనలో కరువు వచ్చి పంటలు ఎండిపోతున్న, రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.

ప్రాంతీయ పార్టీలను మట్టుపెట్టాలని కుట్ర : నిరంజన్ రెడ్డి

కాంగ్రెస్, బీజేపీలు రెండు కలిసి ప్రాంతీయ పార్టీలను మట్టుపెట్టాలని చూస్తున్నాయని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముందు చూపు లేకపోవడం వల్లే సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నయని ఆవేదన వ్యక్తం చేశారు.జాతీయ పార్టీలైన కాంగ్రెస్,భాజపా



వల్లే ఉత్తర భారత దేశం అభివృద్ధిలో వెనుకబడిందని, ప్రాంతీయ పార్టీల మూలంగానే దక్షిణ భారత దేశం అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. నార్లాపూర్ రిజర్వాయర్ నుంచి గుడిపల్లి వరకు సాగునీరు అందించిన ఘనత కేసీఆర్ దేనని చెప్పారు. 10 ఏళ్ల అభివృద్ధి చేసిన రాష్ట్రాన్ని 100 రోజుల్లోనే కాంగ్రెస్ పార్టీ భ్రష్టు పట్టించిందని ఆరోపించారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు.

మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి

రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కేసీఆర్ దేనని, నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. భారాస పాలనలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుపోలేక పోవడం వల్లే పార్టీ ఓడిపోయింది అన్నారు. రైతులకు సాగనీరు, మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కందనూలు చెరువు ఎండిపోవడానికి కారణం కాంగ్రెస్ అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలే కారణమని ఆరోపించారు.

ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు: మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు.

అసెంబ్లీ ఎన్నికల్లో సాధ్యం కానీ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ వాటిని అమలు చేయమని ప్రశ్నిస్తే భారాస నేతలపై అక్రమ కేసులు పెడుతున్నారని తెలిపారు. అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆరోపించారు. కరువుతో అల్లాడుతున్న రైతులను కేసీఆర్ పరామర్శిస్తుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐపీఎల్ మ్యాచ్ లు చూస్తున్నారని విమర్శించారు. ఈ ఎన్నికల సన్నాహక సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా జడ్పీ చైర్మన్ శాంత కుమారి,మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్ధన్ రెడ్డి,పార్టీ జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, రాష్ట్ర నాయకులు అభిలాష్ రావు, బైకాని శ్రీనివాస్ యాదవ్,పలువురు జడ్పిటిసిలు, ఎంపీటీసీలు ,మున్సిపల్ కౌన్సిలర్లు,సర్పంచులు పాల్గొన్నారు.

ఉగాది పండగ శుభాకాంక్షలు: ఎస్పీ

నవతెలంగాణ - నారాయణపేట రూరల్



నారాయణపేట జిల్లా ప్రజలకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు శ్రీ క్రోధి నామ తెలుగు నూతన సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ యోగేష్ గౌతమ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉగాది పండుగను ఉత్సాహంగా, ఆనందంగా జరుపుకోవాలన్నారు. అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఎస్పీ తెలిపారు. తీపి, చేదు, కష్ట, సుఖాలు తెలిసిందే జీవితం అని, ఆ జీవితంలో ఆనందోత్సాహాలు పూయించేందుకు ఉగాది వచ్చిందన్నారు. కుటుంబ సభ్యులతో, బంధు మిత్రులతో సంతోషంగా ఉగాది పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రపంచ మానవాళికి అన్నం పెట్టే రైతన్నలకు పాడిపంటలతో సిరిసంపదలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ శ్రీ క్రోధి నామ తెలుగు నూతన సంవత్సర ఉగాది పండగ శుభాకాంక్షలు తెలిపారు.

మంచి నీటి సమస్యను తీర్చాలి

నవతెలంగాణ - గట్టు

మంచి నీటి సమస్య తీవ్రంగా ఉందని, వెంటనే తీర్చాలని ఐద్వా జిల్లా కార్యదర్శి నర్మద అన్నారు. మండల కేంద్రంలోని పంచాయతీ కార్యదర్శికి ఐద్వా బృందం వినతి పత్రంఅందజేశారు. 7వ వార్డు చాకలి వీధి లో కొళాయి నీళు రావటం లేదన్నారు. మంచి నీటి సమస్య తీవ్రంగా ఉందని, నాలుగు రోజులకు ఒకసారిఅర్ధగంట మాత్రమే మా ఏరియాకు నీళ్లు వస్తున్నాయన్నారు. 9 నెలల నుండి ఈ సమస్యను ఎదుర్కొంటున్నాం అన్ని ఐద్వా దృష్టికి . ఈ సమస్య పై పంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం అందజేశామన్నారు. ఐద్వా జిల్లా కార్యదర్శి నర్మద మాట్లాడుతూ ఈ సమస్య నీ వెంటనే పరిష్కరించాలన్నారు. మంచి నీటి సమస్య పరిష్కారం కాక పోతే ఐద్వా ఆధ్వర్యం లో వారి సమస్య పరిస్కారం అయ్యో వరకు ఆందోళన కార్యక్రమాలు చెప్పడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సుజాత, శంకరమ్మ, నరసమ్మ, కొండమ్మ, జయశ్రీ, సుమ తదితరులు

యూపీఎస్ సి పరీక్షకు ఉచిత శిక్షణ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

2024 -25 విద్యాసంవత్సరానికి గాను యూపీఎస్సీ సీఎస్ఏటీ-2025 పరీక్ష కోసం 100 మంది మైనార్టి అభ్యర్థులకు ఉచిత కోచింగ్ ను నిర్వహిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి యం. ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు.మెదటిసారి ప్రవేశం పొందే అభ్యర్థులందరు ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోగలరని, మరియు ప్రవేశం పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన వుంటుందని, రిజర్వేషన్ల నియమం ప్రకారం మహిళ అభ్యర్థులకు 33.33% సీట్లు మరియు అన్ని రిజర్డు కేటాగిరిలలో వికలాంగులకు 5% సీట్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఆప్టిట్యూడ్ టెస్ట్ లో ప్రవేశం కోసం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలోని సాధారాణ / ప్రొఫెషనల్ డిగ్రీ పూర్తి చేసిన మైనారిటి అభ్యర్థులు (ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, జైన్, బుద్దిస్ట్, మరియు పార్సీలు) మార్చ్ 15 నుండి ఏప్రిల్ 22 వరకు ఆన్‌లైన్ వెబ్సైట్ %www.tmreistelangana.cgg.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోగలరు. పరీక్ష తేది ఏప్రిల్ 28న (ఆదివారం) సమయం: ఉదయం 10-30.ని.ల నుండి మద్యాహ్నం 12-30.ని.ల వరకు జిల్లా కేంద్రములోగల మైనారిటీస్ రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహించబడును. కావున ఆసక్తి గల మైనారిటీ అభ్యర్థులు ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగ పరచుకోగలరని తెలియజేయనైనది. మరిన్ని వివరాలకు 040 -23236112 నెంబర్, %www.tmreistelangana. cgg.gov. in% వెబ్ సైట్ లో గాని సంప్రదించగలరని తెలిపారు.

రాజ్ కుమార్‌కు స్వర్ణ కంకణం,ఉగాది పురస్కారం

నారాయణపేట రూరల్ :విశ్వ జ్యోతిష్య విజ్ఞాన సంస్థ వారు రాజమండ్రి లో నిర్వహించిన పురస్కార కార్యక్రమం కు ముఖ్య అతిథులుగా హాజరైన అస్ట్రాలజిస్ట్ , న్యూమరాలజిస్ట్ లు అర్చకులు మఠం రాజ్ కుమార్ స్వామి ని విశ్వజ్యోతి విజ్ఞాన సంస్థ వారు సంయుక్తంగా స్వర్ణ కంకణం, క్రోధి నామ సంవత్సర పురస్కారం (ఉగాది పురస్కారం) ను సంస్థ చైర్మన్ జొన్నలగడ్డ శ్రీనివాస్ రావు, సంస్థ కార్యదర్శి విశ్వనాథ శర్మ పంచాంగ కర్త ఇంద్రకంటి గోపాలకృష్ణ చేతుల మీదుగా అందించారు. గతంలో రాజ్ కుమార్ స్వామి థాయ్ లాండ్ ప్రభుత్వం చే అస్ట్రాలజీ, న్యూమరాలజీ లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకుని డాక్టరేట్ ను సొంతం చేసుకున్నారు.అతి పిన్న వయసులోనే దేశ విదేశాలలో తన ప్రతిభ కనబరిచి అత్యున్నత పురస్కారాలు సొంతం చేసుకుంటు ప్రతిభ చాటుతున్నారు. సోమవారం రాజమహేంద్రవరం (రాజమండ్రి) లో నిర్వహించిన పురస్కార వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొనందుకు తెలంగాణ రాష్ట్ర అర్చకుడిగా గర్వపడుతున్నానని తెలిపారు.

భానుడి ప్రతాపానికి వాటర్ బెల్ తో చెక్

ఊట్కూర్: మండల పరిధిలోని చిన్నపొర్ల ఉన్నత పాఠశాలలో వాటర్ బెల్ (నీటి గంట) కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేసవి ప్రతాపాన్ని దృష్టిలో ఉంచుకొని పిల్లలు వేసవి ప్రతాపానికి తట్టుకునే విధంగా తప్పకుండా ప్రతి గంటకు ఒకసారి నీళ్లు తాగడం వల్ల ఎంతో ఉపయోగ ఉంటుందని ఉపాధ్యాయులు సూచించారు . పాఠశాలకు వచ్చిన సమయంలోనే కాకుండా ఇంటి దగ్గర కూడా కొనసాగించాలని కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించి వారితో కూడా అమలు చేయాలని ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు. మట్టి కుండలో నీళ్లు తాగాలని నిమ్మరసం,మజ్జిగ,పెరుగు తీసుకోవాలని వేసవికి సంబంధించిన పూర్తి జాగ్రత్తలు తీసుకోకపోతే చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని సూచించారు. ముందు జాగ్రత్తలు పాటించడం వల్ల అన్ని రకాల సురక్షితమన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు రాయల్ హన్నా, ఉపాధ్యాయులు నరసింహ, భాస్కర్ డిఆర్ పి శ్రీకాంత్ ఉపాధ్యాయ బృందం లక్ష్మణ్, శవంత, రఘు, జ్యోతి, రేవతి,వాణి విద్యార్థులు పాల్గొన్నారు.

రంజాన్ పండగ కిట్ల పంపిణీ

ఊట్కూర్:బైతుల్ మాల్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో రాబోయే రంజాన్ పండగ సందర్భంగా సోమవారం మండల కేంద్రమైన ఉట్కూరులో పేద కుటుంబాలకు రెండో విడత నిత్యవసర వస్తువుల కిట్ ను దాదాపు 30 మందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మక్బూల్ పాషా, వలియాద్ పాష, ఆటో షఫీ అన్వర్, ఇలియాస్ ,ఎస్ఎంషకీల్ ,రషీ, మీసేవ బాబు, మియా అబ్దుల్లా ,అయుబ్ ఖాన్ ,తదితరులు పాల్గొన్నారు.

మొదలైన ఉగాది సందడి

- పట్నం నుంచి పల్లెలకు జనం క్యూ
- కిటకిటలాడుతున్న ఆర్టీసీ బస్సులు
- బస్సుల సంఖ్యను పెంచాలని ప్రయాణికుల విజ్ఞప్తి.



నర్వ : పల్లెల్లో,పట్టణాలలో ఉగాది సందడి మొదలైంది. పండగకు పట్నం నుంచి పల్లెలకు జనం క్యూ కట్టారు.దీంతో బస్ స్టేషన్‌లు,బస్సులు రద్దీగా మారాయి.సోమవారం మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లా లోనీ బస్టాండ్‌లలో ప్రజలు పడి గాపులు కాస్తూ బస్సు వచ్చిందంటే చాలు వెంటనే ఎదురెళ్లి బ్యాగులు, కర్చీఫులు వేస్తే తప్ప సీటు దొరకని పరిస్థితి ఏర్పడిందని ప్రయాణికులు వాపోతున్నారు. జిల్లా కేంద్రంలోని బస్టాండ్‌లో సోమవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి వచ్చిన బస్సులోని ప్రయాణికులు దిగక ముందే అక్కడ బస్ కోసం వేచి చూస్తున్నా దేవరకద్ర, మరికల్, మక్తల్ , జక్లేరు ప్రయాణికులు కిటికీలోంచి బస్సులోకి ఎక్కుతున్నారు.ప్రభుత్వం మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణం మొదలైన నాటి నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఎక్కువ మహిళలే ప్రయాణిస్తున్నారు.ఫ్రీబస్సుతో కొంతమంది మహిళలకు లాభం చేకూరినప్పటికీ మరి కొంతమందికి ఇబ్బందులు తప్పడం లేదు.కొన్ని ఆర్టీసీ బస్సులు మహిళలను చూడగానే ఆపకుండా చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఏది ఏమైనా ఎన్ని ఇబ్బందులు పడినా పట్నం నుంచి పల్లెకు వచ్చి పండుగ చేసుకుంటే ఆ ఆనందమే వేరని నగర వాసులు అంటున్నారు. పండుగను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వము,ఆర్టీసీ సిబ్బంది అదనంగా బస్సు సర్వీసులను నడిపిస్తూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రయాణికులు కోరుచున్నారు. ఎంతసేపటికి వేచి చూసినప్పటికీ బస్సులు సకాలంలో రాకపోవడంతో కొందరు ప్రయాణికులు ప్రైవేటు వాహనాలలో ప్రయాణిస్తున్నారు.

ఎస్పీ కార్యాలయానికి 7 ఫిర్యాదులు



జోగులాంబ గద్వాల :ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంను ఈ రోజు జిల్లా ఎస్పీ రితిరాజ్ జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహిం చారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 7 మంది బాధితుల ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించిన బాధితుల సమస్యల వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఫిర్యాదులలో అస్తి పంపకాలు చేయనందున కొడుకులు బయ భ్రాంతులకు గురి చేస్తున్నారు అని ఒక పిర్యాదు,పొలం బాటకు సంబందించి ఒక పిర్యాదు,అక్రమంగా భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు అనీ ఒక పిర్యాదు, ప్రేమ పెళ్లి చేసుకున్న తమకు పోలీస్ భద్రతా కావాలని ఒక పిర్యాదు, భార్య భర్తల మధ్య గొడవకు సంబందించి ఒక పిర్యాదు మరియు ఇతర అంశాలకు సంబంధించిన సమస్యలపై వచ్చిన బాధితుల ఫిర్యాదుల ను ఎస్పీ గారు పరిశీలించారు. ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకొవాలని సంబంధిత ఎస్సై లను, సీ.ఐ లను జిల్లా ఎస్పీ గారు ఆదేశించారు.కుటుంబ తగాదాలకు సంబందించి వెంటనే కౌన్సిలింగ్ నిర్వహిం చాలని మరియు సివిల్ వివాదాలను కోర్టు లలో పరిష్కరించుకునేల బాధితులకు తెలియజేయాలని జిల్లా ఎస్పీ గారు పోలీస్ అధికారులను ఆదేశించారు.

నేడే ఉగాది పర్వదినం

- ఉగాది పండగ విశిష్టత
- ఉగాది ప్రాధాన్యం మరే పండుగకూ ఉండదు ...

నవ తెలంగాణ - నర్వ

ఉగాదిని తొలి పండుగగా పిలుచుకుంటారు తెలుగు వారు.ఉగస్య ఆదిని ఉగాదిగా పిలుస్తారు. జన్మ,నక్షత్ర గమనం మొదలు కావడం దీనర్థం.అలాగే యుగాది అనే సంస్కృత పదానికి తెలుగు పదం ఉగాదిగా భావిస్తారు. హిందువులకు ఏడాదంతా ఏవో ఒక పండుగలు వస్తూనే ఉన్నప్పటికీ %ా%ఉగాదికి ఉండే విశిష్టత,ప్రాధాన్యత మరే పండుగకూ ఉండదు.

చైత్రమాసం మొదటిరోజు

చైత్రమాసం మొదటిరోజును ఉగాదిగా జరుపుకుంటాం.వారం రోజుల ముందు నుంచే ఉగాది కోలాహలం మొదలవుతుంది.గ్రామాలు, పట్టణాలు, నగరాలు అన్న తేడాలులేకుండా,ప్రాంతాలకతీతంగా ఉగాది పండుగను తెలుగువారంతా జరుపకుంటారు. దేశవిదేశాల్లో స్థిరపడిన వారు సైతం కొత్త ఏడాదిని షడ్రుచులతో స్వాగతిస్తారు. పురాణాల ప్రకారం ఉగాదికి ఎంతో విశిష్టత ఉంది.చైత్ర శుద్ధ పాడ్యమి రోజయిన ఉగాది నాడే శ్రీరామచంద్ర మూర్తి,విక్రమాదిత్యుడు,శాలివాహనుడు పట్టాభిషిక్తులయ్యారని భావిస్తారు.అలాగే బ్రహ్మ ఈ సృష్టిని సృష్టించింది ఉగాది రోజునే అని నమ్ముతారు.

శ్రీ మహావిష్ణువు మత్స్యావతారం ధరించి సోమకుడిని సంహరించి వేదాలను బ్రహ్మకు అప్పగించిన రోజు కూడా ఉగాదే అని భావిస్తారు.ఆ క్రమంలోనే ఉగాది రోజు కొత్త పనులు మొదలు పెట్టడం,కొత్త కార్యక్రమాలు ప్రారంభించడం వంటివి చేస్తారు.ఏడాదంతా మంచి జరగాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు చేస్తారు.

పంచాంగ శ్రవణం...

ఉగాది రోజు తెలుగువారు తప్పనిసరిగా చేసే కార్య





క్రమం పంచాంగ శ్రవణం.వరాహమిహిరుడు పంచాంగాన్ని ఉగాదిరోజునే ప్రజలందరికీ అంకితం చేశారని భావిస్తారు. అలాగే ఏటా ఒక్కో పేరుతో ఉగాదిని పిలవడంపైనా రక రకాల కారణాలున్నాయి. నారదుడి సంతానం పేర్లే ఉగాది సంవత్సరాలని కొందరు చెబుతారు.దక్షప్రజాపతి కుమార్తెల పేర్ల పైన తెలుగు సంవత్సరాలు ఏర్పడ్డాయని భావిస్తారు.వసంతకాలంలో వచ్చే ఈ పండుగకు,ప్రకృతికి అవినాభావసంబంధం ఉంటుంది.ఆకురాలే శిశిరం తర్వాత వచ్చే వసంత రుతువులో ప్రకృతి కొత్త అందాలు సంతరించు కుంటుంది.చెట్లు చిగురిస్తాయి. సకల చరాచర సృష్టి కొత్త ఉత్సాహంతో తొణికిసలాడుతుంటుంది.విషానికి విరుగుడుగా కూడా పనిచేస్తుంది.తల్లిపాల లోని దోషాలను తగ్గిస్తుంది. దప్పికను, దురదలను, మంటలను పోగొడుతుంది. చర్మవ్యాధుల నుంచి ఉపశమ నం కలిగిస్తుంది.

వగరు:శ్లేష్మ, రక్త, పిత్తాల బాధలను తగ్గిస్తుంది. గాయాలను మాన్పుతుంది. అధిక స్రావాలను ఆపుతుంది. ఎక్కువగా తీసుకుంటే మాత్రం శుక్రకణాలను నష్టపరుస్తుంది.

ఉగాది పచ్చడిలో...

వేపపూవు ఈ పచ్చడిలోని ప్రధాన ద్రవ్యం. దీనికి అనుబంధంగా బెల్లం తదితర రుచులను కలుపుతారు. అవి అందించే ఆరోగ్యం ఏంటో చూద్దాం. బెల్లం (తీపి)జిడ్డు లక్షణం కలిగిన బెల్లం వాతాన్ని తగ్గించి శరీరానికి బలాన్నిస్తుంది. వీర్యవృద్ధి కలిగిస్తుంది. కొత్త చింతపండు

పులుపు:తేలికగా ఉండే చింతపండు కూడా వాతాన్ని తగ్గిస్తు ంది. విరేచన కారకం. వాపును పక్వం చేస్తుంది.

చేదు:కఫహరం, విషహరం. మలమూత్రాలలో ఇబ్బంది లను తొలగిస్తుంది. మిరియాలు (కారం)

ఉప్పు:కఫవాత హరం. ఆకలిని పెంచుతుంది. శుక్రకణ నాశిని. వేపపూవు (చేదు)కఫ పిత్తాలను తగ్గిస్తుంది. ఆకలిని పెంచుతుంది. దగ్గు, వ్రణాలు, జ్వరానికి చాలా మంచిది. చర్మవ్యాధులను తగ్గిస్తుంది. పచ్చిమామిడి ముక్కలు (వగరు)కషాయరసం కలిగినది. విరేచనాలను తగ్గిస్తుంది. బహుమూత్రత్వాన్ని నిరోధిస్తుంది. గుండెకు మేలు చేస్తుంది. ఆరోగ్యపరంగా ఇన్ని రకాలుగా ప్రయోజన కారి అయిన ఉగాది పచ్చడి మన సంప్రదాయం అందించిన ప్రకృతి ఔషధంగా చెప్పవచ్చు. ఈ పచ్చడిని ఇష్టంగా ఆరగించి, నూతన సంవత్సరంతో పాటు నూతనోత్తేజాన్ని సంపూర్ణ ఆరోగ్యాన్ని ఆహ్వానిద్దాం. బెల్లం,వేపపువ్వు, చింతపండు, మామిడి ముక్కలు, ఉప్పు,కారంతో తయారుచేసే ఉగాది పచ్చడి ప్రకృతితో మనిషికున్న అనుబంధాన్ని గుర్తుచేస్తుంది.తీపి,చేదు, పులుపు,వగరు,ఉప్పు,కారంతో షడ్రుచుల సమ్మేళనంగా ఉండే ఉగాది పచ్చడి ఆరోగ్యానికి ఎంతో మేలు కలిగిస్తుంది.ఈ పచ్చడి తెలుగువారి సంస్కృతీ సంప్రదాయాల్లో ఓ భాగం. జరగబోయే మంచి,చెడుల గురించి తెలుసుకోవడం, చెడు జరుగుతుందనుకుంటే జాగ్రత్త పడడం పంచాంగ శ్రవణం ముఖ్య

జరగబోయే మంచి,చెడుల గురించి తెలుసుకోవడం, చెడు జరుగుతుందనుకుంటే జాగ్రత్త పడడం పంచాంగ శ్రవణం ముఖ్య ఉద్దేశం.తెలుగువారి నూతన సంవత్సరం ఉగాది పండగ.ఈ ఏడాది క్రోధి నామ సంవత్సర ఉగాది. తొలి పండుగగా భావించి తెలుగువారు ఉగాదిని ఎంతో ఘనంగా జరుపుకుంటారు. కొత్త దుస్తులు, ప్రత్యేక అలంకరణలు,రకరకాల పిండివంటలతో ఉగాది పండుగ కోలాహలంగా ఉంటుంది.అన్నింటికీ మించి షడ్రుచుల సమ్మేళనమయిన ఉగాది పచ్చడి మన సంస్కృతీ, సంప్రదాయాలకు,ఆచార వ్యవహారాలకు,ఆహారపు అలవాట్లకు అద్దం పడుతుంది.ఇక ఉగాది రోజున నిర్వహించే పంచాంగ శ్రవణం తెలుగు వారి జీవితంలో ఓ భాగం.



ఉద్దేశం.సానుకూల దృక్పథంతో ఉండాలని,జాగ్రత్తగా నడుచుకోవాలని,పొంచి ఉన్న ముప్పులను ఎదుర్కొనేందుకు మానసికంగా సంసిద్ధంకావాలని,జాగ్రత్తగా వ్యవహరించడం ద్వారా ప్రమాదాల నుంచి బయటపడాలని పంచాంగ శ్రవణం సూచిస్తుంది.

మిషన్ భగీరథ నీళ్లు అందించాలి: ప్రత్యేక అధికారి శృతి ఓజా

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలో తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలని బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ సెక్రటరీ, ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి శృతి ఓజా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు,మున్సిపల్ కమిషనర్లు, ఎంపీఓ లతో నీటి సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అన్ని విధాలుగా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా అన్ని జన వాసాలకు ప్రతిరోజు త్రాగునీరు సరఫరా అయ్యేలా అధికారులు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. నీటి కొరత ఉన్న ప్రాంతాలలో బోరు మోటర్లు, ట్యాంకర్ల ద్వారా త్రాగునీటి సరఫరాకు చర్యలు చేపట్టాలన్నారు. మండల స్థాయి అధికారులు అందరూ ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో సంప్రదిస్తూ నీటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ఎక్కడైనా తాగునీటి సమస్య ఉన్నట్లు పత్రికలలో వార్తలు వస్తే అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో నీటి లభ్యత, తాగునీటి డిమాండ్, సప్లై తదితర వివరాలను మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులను ఆమె అడిగి తెలుసుకున్నారు. పైప్ లైన్ లీకేజీలు ఎక్కడ ఉండొద్దని, ప్రభుత్వ బోర్లు, చేతి పంపులు అన్ని మరమ్మతులు చేయించారా లేదా అని అడిగి తెలుసుకున్నారు .మంచి నీటి ఓవర్ హెడ్ ట్యాంకుల పై సరైన మూతలు ఉండే విధంగా నీటి కాలుష్యం జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఆమె ఆదేశించారు. జిల్లాలో ఇప్పటి వరకు ఎన్ని బోర్లు మరమ్మతులు చేయించారు వాటి ప్రస్తుత స్థితిగతులు ఎంటి అని అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ, మిషన్ భగీరథ బల్క్ వాటర్ సప్లై కు ఎలాంటి సమస్య లేదని, జిల్లాలోని 4 మున్సిపాలిటీలు, 255 గ్రామ పంచాయతీలకు అవసరం మేరకు నీటి సరఫరా చేయడం జరుగుతుందన్నారు.



మండల స్థాయి నుండి గ్రామ స్థాయి, మున్సిపాలిటీలలో ఎంపీఓ లు,ఏఈ లు, మున్సిపల్ కమిషనర్లు, గ్రామ కార్యదర్శులు పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే స్పందిస్తూ జిపి నిధులతో బోరు మోటార్లు, హ్యాండ్ పంపులు, ఇతర తాగునీటి వనరులకు మరమ్మతు పనులు చేపట్టడం జరుగుతుందన్నారు.సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహన్, మిషన్ భగీరథ ఎస్.ఈ జగన్ మోహన్, ఇంట్రా, గ్రిడ్ ఈఈ లు శ్రీధర్ రెడ్డి, భీమేశ్వరరావు, డి ఆర్ డి ఓ నర్సింగరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకట్ రెడ్డి, మిషన్ భగీరథ డిఈ లు, ఏఈ లు, ఎంపిఓ లు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

13న వామపక్షాల జిల్లా సదస్సును జయప్రదం చేయాలి

నవ తెలంగాణ - అలంపూర్

ఈ నెల 13న గద్వాల జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్ లో నిర్వహించనున్న వామపక్షాల జిల్లా సదస్సును జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు రాజు పిలుపునిచ్చారు. సోమవారం అలంపూర్ పట్టణంలోని కెవిపిఎస్ కార్యాలయంలో సిపిఎం పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రాజు, మండల కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ ప్రస్తుతం జరగబోయే పార్లమెంట్ ఎన్నికలు ఏడు విడతలు కాకుండా ఒకే విడతలో నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల నిర్వహణలో డబ్బు, సమయము వృధా అవుతోందని, అభివృద్ధి కుంటుపడుతోందని అందువల్ల వార్డు సభ్యుడి ఎన్నికల నుండి పార్లమెంటు ఎన్నికల వరకు ఒకేసారి జెమిలి ఎన్నికలు నిర్వహించాలని చెబుతున్న బీజెపి ప్రభుత్వం పార్లమెంటు ఎన్నికలను ఏడు విడతలుగా ఎందుకు నిర్వహిస్తోందని ప్రశ్నించారు. కేంద్ర ఎన్నికల సంఘం అధికారులను చేతిలో పెట్టుకుని మోసపూరిత వాగ్దానాలు ఇవ్వడానికి, ప్రచారం చేసుకోవడానికి, మరోసారి అధికారంలోకి రావడానికి, 7 విడతలుగా ఎన్నికలు నిర్వహిస్తున్నారని అన్నారు. అట్టడుగు కులాల వారికి రిజర్వేషన్లు అమలయ్యే ప్రభుత్వ రంగ సంస్థలను



ప్రైవేటు పరం చేయడం, అమ్మడం చేస్తున్నారని అన్నారు. బిఎస్ఎన్ఎల్, ఎల్ఐసి, రైల్వే విమానయాన, బస్టాండ్లు, పోర్టులు తదితర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడంతో రిజర్వేషన్లు అమలు అయ్యే పరిస్థితి లేదని, ప్రైవేటు రంగంలో కూడా అట్టడుగు కులాల వారికి రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో అధికారంలో ఉన్న ప్రతిపక్ష, పాలక పార్టీలను ఈడి, ఐటి పేరుతో బెదిరించడం, లొంగదీసుకోవడం చేస్తున్నారని, గట్టిగా వ్యతిరేకించే వారిని జైలుకు పంపడం, ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలను కూల్చడం వంటి పనులు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తున్నారని, రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ నియంతృత్వ పోకడలు అమలు చేస్తున్నారని విమర్శించారు. భిన్నత్వంలో ఏకత్వం గల దేశంలో అన్ని మతాలను సమానంగా చూడాల్సిన పాలకులు మతాల మధ్య వైశ్యామ్యాలు పెంచి వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో లబ్ది పొందాలని చూస్తున్నారని అందులో భాగమే సిఏఏ చట్టం అమలు చేస్తున్నారని, దీనివల్ల దేశంలో ఉన్న మైనార్టీ ముస్లిం మతస్తులు అభద్రత భావానికి గురయ్యే అవకాశం ఉందని అన్నారు. నాలుగు వందల ఎంపీ స్థానాలు వస్తే భారత రాజ్యాంగం మారుస్తామని బిజెపి నాయకులు బహిటంగా ప్రకటించారని గుర్తు చేశారు.బిజెపిని ఒంటరి చేసి ఓడించాలని, లేనియెడల అంబేద్కరిస్టులు, కమ్యూనిస్టులు, ప్రజాస్వామిక వాదులపై అక్రమ కేసులు పెడతారని, రాజ్యాంగం కల్పించిన హక్కులు అమలు కావని విద్య, వైద్యం, ఉపాధి లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడతారని అన్నారు. ఇప్పటికే దేశంలో ప్రజల కొనుగోలు శక్తి పడిపోయిందని, నిరుద్యోగ సమస్య పెరిగిందని, రైతులు, కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను నిర్వీర్యం చేస్తున్నారని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్రంలో, దేశంలో ఎక్కడికక్కడ బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి నరసింహ, ఆశన్న, మాలిక్, భాష, రఫీ తదితరులు పాల్గొన్నారు.

మర్డర్ కేసును చేధించిన పేట పోలీసులు

నవతెలంగాణ నారాయణపేట టౌన్

జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 5వ తేదీన జరిగిన మర్డర్ కేసును పేట పోలీసులు చేదించినట్లు ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. మృతుని వివరాలు పేట పట్టణ శివారులో గల పళ్ల వీధికి చెందిన దాసరి నారాయణ (41) ప్రస్తుత నివాసం దామరగిద్ద మండల పరిధిలోని చాకలివాని పల్లెలో నివాసం, ఉప్పరి నర్సింలు అలియాస్ నజీర్ (30). పళ్లలో నివాసం కూలి పనులు చేస్తూ జీవనోపాది సాగించేవారు. ఏప్రిల్ 5వ తేదీన ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి వెనకాల గొర్రెలు మేకలు వధించే స్థలం దగ్గర గుర్తుతెలియని వ్యక్తి ఎవరో చంపి కాల్చారని తెలియగ అట్టి శవాన్ని చూడడానికి వచ్చిన ఫిర్యాదుదారులు తమ్ముడు అయినా దాసరి మారుతి కాలిన శవాన్ని గుర్తించి తన తమ్ముడిని చంపిన వ్యక్తులపై చర్య తీసుకోవాలని నాయనపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎస్పీ తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు డిఎస్పి లింగయ్య ఆధ్వర్యంలో పేట సిఐ శివశంకర్ పోలీస్ సిబ్బందితో విచారణ ప్రారంభించారు. పోలీసుల విచారణలో దాసరి మారుతి ఉప్పరి నర్సింలు అలియాస్ నజీర్ అనే వ్యక్తి చంపినాడని కనుగొన్నారు. ఉప్పరి నర్సింలు అలియాస్ నజీర్ కు తల్లిదండ్రులు తోబుట్టువులు ఎవరు లేరని చిన్నతనంలోనే తల్లిదండ్రులు మరణించారని పోలీసులు కనుగొన్నారు. జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు చేసి జైలుకు కూడా వెళ్లి వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. చనిపోయిన దాసరి నారాయణ ఉపరి నర్సింలు అలియాస్ నజీర్ ఇద్దరూ జిల్లా ఆస్పత్రి వెనకాల తాగుతూ ఇద్దరి మధ్య చిన్నపాటి గొడవ జరగడంతో నజీర్ మృతుడు అయినా దాసరి నారాయణ తలపై రాయి బండతో బాధడంతో చనిపోయినట్లు గుర్తించి తాను వేసుకున్న షర్టు అక్కడే ఆ శవం పై వేసి పక్కలో ఉన్న చిత్తు కాగితాలతో నిప్పంటించి మృతుని దగ్గర ఉన్న కొంత డబ్బు మధ్యాన్ని తీసుకొని ప్యాంటు పైననే పారిపోయినట్లు పోలీసులు గుర్తించారు. మృతుడిని మూడు రోజులలో పట్టుకొని



కోర్టులో హాజరు పరిచి రిమాండ్కు తరలిస్తున్నట్లు ఎస్పీ యోగేష్ గౌతమ్ విలేకరుల సమావేశంలో సోమవారం తెలిపారు. కేసును తొందరగా చేదించిన పోలీసులను ఎస్పీ అభినందిస్తూ రివార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి లింగయ్య ఎస్సై పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.